**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 4 | సంచిక : 215 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: ఆదివారం 10-8-2025 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com









## 6 పాక్ యుద్ధ విమానాలుకూల్చేశాం

- వాటిలో ఎఫ్-16లు కూడా ఉన్నాయి
- ఎస్400 గేమ్ చేంజర్.. వైమానిక దళాధిపతి ఏపీ సింగ్
- మరి.. హఠాత్తుగా పాక్‌పై యుద్ధం ఎందుకు ఆపేశారు?
- ఏ ఒత్తిడి పనిచేసింది?.. ప్రధాని మోదీకి కాంగ్రెస్ ప్రశ్నలు
- ఒక్క విమానాన్నీ కూల్చలే.. భారత్‌ది అసంబద్ధ వాదన: పాక్

2లో





## మళ్లీ జన్మ ఉంటే ఏజెన్సీలోనే పుడతా

- నేను తెచ్చిన జీవో నం.3కు జగన్ తూట్లు
- దాని పునరుద్ధరణకు కూటమి కృషి
- గంజాయి అడ్డాగా ఆనాడు ఏజెన్సీ
- ఈ నెలాఖరుకు టీచర్ల నియామకం
- సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కొట్టాం
- ఆదివాసీ దినోత్సవంలో చంద్రబాబు వెల్లడి
- పాడేరు మండలంలో సాగిన సీఎం పర్యటన

పాడేరు: కొండ కోనల్లో నివసించే ఆదివాసీలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏజెన్సీ దేవుడు సృష్టించిన అద్భుతమని, మళ్లీ జన్మ అంటూ ఉంటే తాను ఏజెన్సీలో పుడతానన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లగిశపల్లిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి ప్రసంగించారు. గిరిజన అభివృద్ధిపై తనకు శ్రద్ధ, స్పష్టత ఉన్నాయని,గిరిజనుల సంక్షేమంతో పాటు వారి హక్కుల పరిరక్షణ బాధ్యత కూడా తీసుకుంటానన్నారు. ఏజెన్సీలో ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు ఇవ్వాలని నాడు జీవో నంబరు 3ను తాము తీసుకువస్తే,

2లో



## టాప్ 5 స్థానమే లక్ష్యం

- అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తెలంగాణ
- పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- రూ. 15 వేల కోట్ల పెట్టుబడులనుఆకర్షించేలా కొత్త విధానం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



## 15న పుతిన్‌తో భేటీ అవుతున్నా

- అలాస్కాలో కలవనున్నాం.. పుతిన్, జెలెన్ స్కీ ఇద్దరూ శాంతిని కోరుకుంటున్నారు
- రష్యా, ఉక్రెయిన్ మధ్యభూభాగాల మార్పిడి ఉంటుంది: ట్రంప్
- మా భూభాగాలను వదులుకొనే ప్రసక్తే లేదు: జెలెన్ స్కీ
- పుతిన్, జెలెన్ స్కీ శాంతి కోరుకుంటున్నారు
- ఇరు దేశాల మధ్య భూభాగాల మార్పిడి: ట్రంప్

# అత్యంత ఎత్తుగా ఐకానిక్ టవర్



- హిమాయత్‌సాగర్ వద్ద ఓఆర్ఆర్‌పై హైదరాబాద్ స్వాగత తోరణం
- ఓఆర్ఆర్‌కు ఓవైపు ఎకోథీమ్‌పార్కు, మరోవైపు ఐకానిక్ టవర్
- తాగునీరు, వరదనీరు నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవనం
- రెండు నెలల్లో టెండర్లు పిలిచేలా పనుల్లో వేగం పెంచాలి
- మూసీ అభివృద్ధి పనులపై సమీక్షలో అధికార్లకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్: రాజధాని నగరం ఓఆర్ఆర్‌పైన 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' పేరుతో అత్యంత ఎత్తైన ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం తన నివాసంలో పురపాలక శాఖ అధికారులతో సమావేశమైన సీఎం.. మూసీ అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీన్ని హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్‌పై 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్'గా నిర్మించాలని ఆదేశించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్‌పార్క్ అభివృద్ధి చేసి, మరో వైపున బాపూ ఘాట్ దిశగా భారీ ఐకానిక్‌టవర్ నిర్మించాలని.. అందుకు తగిన డిజైన్లు రూపొందించాలని సీఎం సూచించారు. ఈ రెండు ప్రాంతాలకు పర్యాటకులు చేరుకునేలా ఎలివేటెడ్ గేట్‌వే నిర్మించి దాన్ని గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌గా డిజైన్ చేయాలని ఆదేశించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆకట్టుకునేలా డిజైన్ చేయాలన్నారు. హిమాయత్ సాగర్ వద్ద అప్రోచ్‌రోడ్డు నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని, గాంధీ సరోవర్ చుట్టూ ఈ వంతెన కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని చెప్పారు. విమానాశ్రయం నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా కనెక్టివిటీ ఉండాలని స్పష్టం చేశారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తైనదిగా ఉండాలని, ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని

మిగతా 2లో



2లో

## హైదరాబాద్‌లో కుంభవృష్టి

- మహానగరంలోని చాలా ప్రాంతాల్లో దంచికొట్టిన వాన..
- రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- 13, 14, 15 తేదీల్లో రాష్ట్రంలో అతి భారీ వర్షాలు
- ఆది, సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

## అనురాగాల వేదికపై... ఆడపడుచుల వేడుక..

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన మహోత్సవం..
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రాఖీ కట్టిన మహిళలు
- ఇతర నేతలు, జర్నలిస్టులకు సైతం రక్షాబంధనం..
- ఆడపడుచులకు సోదరుడిగా ఉంటా: ఎమ్మెల్యే
- సోదర బంధం మతాలకు అతీతం: కేపీ
- ఆనందోత్సాహాల మధ్య రక్షాబంధనం



## రాష్ట్రంలోనే నంబర్ 1గా తీర్చిదిద్దుతా

# 15న పుతిన్‌తో భేటీ అవుతున్నా

వాషింగ్టన్, ఆగస్టు 9: రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఓ కొలిక్కి వచ్చే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ అంశానికి సంబంధించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 15వ తేదీన భేటీకానున్నారు. ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రుత్'లో ఈ వివరాలు వెల్లడించారు. "అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమావేశం ఆగస్టు 15న జరగనుంది. నేను, రష్యా అధ్యక్షుడు పుతిన్ అలాస్కాలో సమావేశం కానున్నాం. మిగతా వివరాలు తర్వాత తెలియజేస్తాను.." అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా, రష్యా అధ్యక్షులు నేరుగా భేటీకావడం 2021 తర్వాత ఇదే మొదటిసారి. అప్పటి అధ్యక్షుడు జో బిడెన్ జెనీవాలో పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇక పుతిన్ అమెరికా గడ్డమీద చివరిసారిగా 2015 సెప్టెంబర్‌లో అడుగుపెట్టారు. ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొనేందుకు న్యూయార్క్ వచ్చిన ఆయన.. అప్పటి అధ్యక్షుడు ఒబామాతో భేటీ అయ్యారు.

**రష్యా, ఉక్రెయిన్ మధ్య భూభాగం మార్పిడి ఉండొచ్చు..**

'ట్రూత్'లో పోస్టు పెట్టడానికి ముందు అమెరికా అధ్యక్ష నివాసం వైట్‌హౌజ్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్‌స్కీ ఇద్దరూ శాంతిని కోరుకుంటున్నారని చెప్పారు. "శాంతి ఒప్పందమంటే.. ఇరు దేశాల మధ్య భూభాగాల మార్పిడి ఉంటుంది. ఇరుదేశాలకూ ప్రయోజనం కలిగించేలా.. కొన్ని ప్రాంతాలను తిరిగి ఇవ్వడం, మరికొన్నింటిని వదులుకోవడం జరగవచ్చు. ఇదంత సులువేమీకాదు" అని ట్రంప్ పేర్కొన్నారు. శాంతి ఒప్పందం దిశగా ఇదే చివరి అవకాశమా? అని మీడియా ప్రస్తావించగా.. "చివరి అవకాశం అనే పదాలను వాడటం నాకు ఇష్టం ఉండదు. ఎప్పుడైనా తుపాకులు పేలడం మొదలైతే.. వాటిని ఆపడం చాలా కష్టం" వ్యాఖ్యానించారు. కాగా, పుతిన్‌తో ట్రంప్ చర్చలు జరపనుండటాన్ని భారత్ స్వాగతించింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ఇది ముగింపు పలికి, శాంతిని నెలకొల్పుతుందని భావిస్తున్నామని విదేశాంగ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాలను వదులుకోవాల్సి రావొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మండిపడ్డారు. ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం లేకుండా ట్రంప్, పుతిన్‌ల మధ్య జరిగే చర్చలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని.. వారు ఏదైనా డీల్ కుదుర్చుకుంటే అది 'విఫల పరిష్కారమే'నని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన టెలిగ్రామ్‌లో పోస్టు పెట్టారు. "అలాస్కాలో పుతిన్‌తో ట్రంప్ భేటీ అవుతున్నట్టు ప్రకటించారు. మా ప్రజలకు వ్యతిరేకంగా, మా భూభాగంలో జరుగుతున్న యుద్ధానికి దూరంగా జరిగే ఈ చర్చల్లో మా భాగస్వామ్యం లేకుండా ఎలాంటి ఫలితం ఉండదు. మేం అసలైన శాంతిని కోరుకుంటున్నాం. మా భూభాగాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదు.." అని జెలెన్ స్కీ స్పష్టం చేశారు.

# టాప్ 5 స్థానమే లక్ష్యం

హైదరాబాద్, తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల నుంచి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ప్రభుత్వం ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించిందని ఆయన వివరించారు. శనివారం లక్డీకాపూల్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సదరన్ ట్రావెల్స్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. 2025- 30 పర్యాటక నూతన విధానం లో భాగంగా తెలంగాణను ప్రపంచంలోని టాప్ 5 పర్యాటక గమ్యస్థానాలలో ఒకటి నిలపడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రస్తుతం గుర్తింపు పొందిన పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు కొత్తగా జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, వారసత్వ ప్రాంతాలు, ఏకో-టూరిజం, వెల్నెస్ కేంద్రాలు, క్రాఫ్ట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. దీనితో పాటు మరో 27 ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాల ఏర్పాటుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామని తెలిపారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, ప్రాంతీయ రింగ్ రోడ్ల వెంట డ్రై పోర్టులు, గోదావరి, కృష్ణా నదులపై రివర్ బెస్ట్ టూరిజం, నగరాల్లో వాటర్ ఫ్రంట్ హబ్‌ల వంటి ప్రత్యేకతలతో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని వివరించారు. పర్యాటక ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని, పర్యాటక రంగ అభివృద్ధికి సదరన్ ట్రావెల్స్ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. ఈ కృషిలో భాగంగా డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు కూడా ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు.

# అత్యంత ఎత్తుగా ఐకానిక్ టవర్

అధికారులను సీఎం నిర్దేశించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ప్రాంతంలో చేపట్టే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలు ఉండేలా అత్యంత అధునాతనంగా అభివృద్ధి చేయాలని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనం పనులు తాగునీటితోపాటు వరద నీటి నిర్వహణకు వీలుగా ఉండాలని, ఈ మేరకు వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్టుల నమూనాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు వీలుగా మరింత సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్థలం వృథా కాకుండా.. మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా భూగర్భంలో భారీగా నీటి నిల్వ సదుపాయాలను నిర్మించటం, అక్కడి నుంచి నీటిని తరలించటానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల్లో వేగం పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# అనురాగాల వేదికపై... ఆడపడుచుల వేడుక..

షాద్ నగర్, నిరంతరం నాయకులతో సందడిగా కనిపించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వేదిక ఆడపడుచుల రక్షాబంధన మహోత్సవానికి వేదికగా మారింది.. మహిళా నాయకులు, వివిధ సంఘాల నారీమణులు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీతోపాటు అక్కడ ఉన్న ఇతర నాయకులకు కూడా రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. దీనితో కార్యాలయం ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది. నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఒక అన్నగా, తమ్ముడిగా నిరంతరం రక్షగా ఉంటానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అనసూయ, నాగమణి, పిట్ట రజిత తదితర మహిళలు ఎమ్మెల్యే శంకర్ తోపాటు ఇతరులకు అందరికీ రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మహిళా శక్తితోనే నియోజకవర్గమైన, రాష్ట్రమైన, దేశమైన ప్రగతి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా మారి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పెట్టడమే కాకుండా ప్రభుత్వ పథకాలు అన్నిటికీ మహిళల పేరు పెట్టడం గమనార్హం అన్నారు. ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఉపాధి రంగంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిని ప్రతి సోదరి ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ మహిళల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రక్షాబంధనం మతాలకు అతీతమైనదని జర్నలిస్ట్ కేపీ అన్నారు. మహిళల రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని రాఖీ కట్టించుకున్న ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలు ఏవైనా సోదర బంధం ఒకటేనని ఆయన స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో కుంభవృష్టి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను శనివారం రాత్రి వర్షం ముంచెత్తింది. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా అబ్దుల్లాపూర్‌మెట్, ఎల్బీనగర్, హయత్‌నగర్, వనస్థలిపురం, తార్నాక, అబిడ్స్, చార్మినార్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోతగా కురిసిన వర్షానికి రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం అవ్వగా.. వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శనివారం రాత్రి 11 గంటల సమయానికి అబ్దుల్లాపూర్‌మెట్‌లో అత్యధికంగా 13..5 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. నాంపల్లి-బేగంబజార్ ప్రాంతంలో 12..4 సెం.మీ వర్షం కురిసింది. భారీ వర్షానికి యూసుఫగూడ కృష్ణానగర్ ప్రాంతంలో వరద పోటెత్తింది. వరద నీటిలో చిక్కుకున్న వారిని హైడ్రా డీఆర్‌ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతానికి తీసుకొచ్చాయి. మలక్‌పేట రైల్వే వంతెన వద్ద పెద్ద ఎత్తున వరద నీరు నిలిచిపోయింది



దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక, సంగారెడ్డి, సిద్దిపేట, నారాయణపేట, గద్వాల, వనపర్తి, వికారాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. నారాయణపేట, గద్వాల జిల్లాల్లోని వాగులు పొంగి పొర్లగా పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో పత్తి, వరి పంటలు వరద ముంపునకు గురయ్యాయి. నారాయణపేట జిల్లాలోని సంగంబండ రిజర్వాయర్ రెండు గేట్లు తెరిచి నీటిని దిగువకు వదులుతున్నారు. గద్వాలలో ఓ ఇల్లు కూలి ఇద్దరు గాయపడ్డారు. వికారాబాద్ జిల్లాలోని పలు మండల్లాలో కూడా పంటనష్టం సంభవించింది. మరోపక్క, నారాయణపేట జిల్లా మక్తల్‌లో శనివారం 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని శనివారం ప్రకటించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ కూడా జారీ చేసింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక ఆది, సోమ, మంగళవారాల్లోనూ పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

**నేడు సాగర్ గేట్లు ఎత్తివేత**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఆదివారం ఉదయం 6గంటలకు ఎత్తనున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ మల్లిఖార్జున్‌రావు శనివారం ప్రకటించారు. రెండు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తామని తెలిపారు. ఈ నీటి సంవత్సరంలో (ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31వ తేదీ వరకు) సాగర్ గేట్లు ఎత్తడం ఇది రెండోసారి కావడం విశేషం. సాగర్ నీటిమట్టం శనివారం సాయంత్రానికి 589.70 అడుగులుగా ఉంది. కాగా, శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. 1.30 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 183.41 టీఎంసీలు నిల్వ ఉన్నది. జూరాల ప్రాజెక్టుకు 1.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఇందులో భీమా నది నుంచి 22 వేల క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. మరోపక్క సింగూరు ప్రాజెక్టు వద్ద శనివారానికి నీటిమట్టం 21.223 టీఎంసీలకు చేరింది.

# 6 పాక్ యుద్ధ విమానాలుకూల్చేశాం

బెంగళూరు, ఆగస్టు 9: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో వాయుసేన కీలక పాత్ర పోషించిందని ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. దాయాది దేశానికి చెందిన ఓ పెద్ద విమానం సహా 6 యుద్ధవిమానాలను నేలకూల్చామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలపై జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్దదని పేర్కొన్నారు. బెంగళూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ వైమానిక సామర్థ్యాన్ని దెబ్బతీశామన్నారు. పలు ఎఫ్16ఎస్ యుద్ధ విమానాలను నేలకూల్చడంతోపాటు, ఒక హ్యాంగర్‌ను కూడా ధ్వంసం చేశామని తెలిపారు. అదేవిధంగా ఒక పెద్ద విమానాన్ని కూడా కూల్చివేసినట్టు వెల్లడించారు. మానవ రహిత వైమానిక వాహనాలు సహా డ్రోన్లు, క్షిపణులను కూడా నేలమట్టం చేశామని, అవి భారత భూభాగంలోనే కూలిపోయాయని తెలిపారు. ప్రధానంగా సుక్కూర్ వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో యూఏవీ హ్యాంగర్, రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వీడియోలను ప్రదర్శించి.. పాక్‌లోని సుక్కూర్ వైమానిక స్థావరం లో దాడి తర్వాత నెలకొన్న పరిస్థితిని వివరించారు. సర్గోధా స్థావరంలోని ఎఫ్-16ఎస్ యుద్ధ విమానాలపై జరిపిన దాడి గురించి వివరిస్తూ.. తన రిటైర్మెంట్‌కు ముందు లభించిన అవకాశంగా పేర్కొన్నా రు. ఇటీవల భారత ప్రభుత్వం సేకరించిన ఎస్-400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ వంటిదన్నారు. పాక్ యుద్ధ విమానాలు, మానవ రహిత విమానాలను ఈ వ్యవస్థ బలంగా ఎదుర్కొంటుందని తెలిపారు. అంతేకాదు.. అసలు భారత వైమానిక రక్షణ వ్యవస్థలోకి పాక్ చొరబడే అవకాశం కూడా ఉండదన్నారు.

సైనిక కార్యకలాపాలలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) పదవి అనేక మార్పులు తీసుకువచ్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. సీడీఎస్ అన్ని వేళలా అందుబాటులో ఉండి.. తమకు ఎన్నో సూచనలు చేస్తున్నారన్నారు. అనేక విషయాలను కలిసి చర్చించినట్టు తెలిపారు. అదేవిధంగా 'ఆపరేషన్ సిందూర్'లో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. భద్రతా దళాలు, ఇతర ఏజెన్సీలు సంయుక్తంగా ముందుకు నడిచేందుకు దోహద పడ్డారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక శక్తి సామర్థ్యం అందరికీ తెలిసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలో కేంద్రం సుస్పష్టమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించిందని అమ ర్ ప్రీత్ సింగ్ అన్నారు. అందుకే ఆపరేషన్ విజయవంతమైందన్నారు. వైమానికదళంపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, తాము స్వేచ్ఛగా పని పూర్తి చేశామన్నారు. "సైనిక దళాలపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మేం స్వేచ్ఛగా వ్యవహరించాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నాం. పక్కా ప్రణాళికలు రూపొందించుకున్నాం. రాజకీయ సంకల్పం సుస్పష్టంగా ఉండడం మరింత కలిసి వచ్చింది. అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది" అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన ఆరు యుద్ధ విమానాలు కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ చెప్పిన విషయంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెబుతున్న సమయంలో ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు అంత హఠాత్తుగా నిలుపుదల చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సహా, లోక్‌సభలో విపక్ష ఉప నేత గౌరవ్ గొగోయ్ అన్నారు. "ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించిన కొత్త విషయం.. దిగ్భ్రాంతికి గురిచేసింది. హఠాత్తుగా ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు ఆపేశారు.

# రాష్ట్రంలోనే నంబర్ 1గా తీర్చిదిద్దుతా

అమరావతి:'నాకు అక్కలు, చెల్లెళ్లు లేరు. మంగళగిరి మహిళలే నా అక్కాచెల్లెళ్లు. ఈ రోజు మీరంతా రాఖీ కట్టి అందించిన ఆశీస్సులు కొండంత బలాన్ని ఇచ్చాయి. మీ ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు శనివారం ఉండవల్లి నివాసానికి వచ్చి మంత్రి లోకేశ్‌కు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. మంత్రి మాట్లాడుతూ... 'గత ఏడాది ఎన్నికల్లో మంగళగిరి నుంచే రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలిపించి విమర్శించిన వారి నోళ్లు మూయించారు. తొలి ఏడాదిలోనే సుమారు 3 వేల మందికిపైగా పట్టాలు ఇచ్చి రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిని పంపిణీ చేసి మాట నిలబెట్టుకున్నా. నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాను. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.



# మళ్లీ జన్మ ఉంటే ఏజెన్సీలోనే పుడతా

ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని రద్దు చేశాయన్నారు. ఈ సందర్భంగా తన పర్యటనను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన వైసీపీ నేతలను ఉద్దేశించి చంద్రబాబు తీవ్ర స్వరం వినిపించారు.గతంలో రెండుసార్లు పాడేరు రావాలని ఏర్పాట్లు చేసుకోగా, వాతావరణం అనుకూలించలేదన్నారు. ఇప్పుడు ఒకేరోజు రెండు శుభకార్యాలు..ఒకటి ఆదివాసీ ప్రపంచ దినోత్సవం, మరొకటి రక్షా బంధనం చేసుకునేలా దేవుడు అవకాశం కల్పించాడన్నారు.గిరిజనుల్లో మాణిక్యాలు ఉన్నారని, 25 వేల మంది గిరిజన విద్యార్థులు విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సం దర్భంగా 108 సూర్య నమస్కారాలు, 108 నిమిషాలు పాటి నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని గుర్తుచేశారు.పులివెందులలో సొంత బాబాయ్‌ని గొడ్డలితో ఘోరంగా న రికి చంపేశారని, దానిని గుండెపోటుగా సాక్షి టీవీలో ప్రసా రం చేస్తే నాడు సీఎంగా ఉన్న తాను నిజమేనని నమ్మానన్నారు. అది అప్పటి కాలమని, ఇప్పుడు సీబీఎన్ మారిపోయాడని,రాజకీయ ముసుగులో హత్యలు, దారుణాలు చేస్తే చూస్తూ ఊరుకోనన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.వాటిని ఏడాది కాలంలోనే అమలుచేసి హిట్ కొట్టాం. పక్కనే ఉన్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పెన్షన్లు వేయి, రెండు వేల రూపాయలే ఇస్తున్నారు.ఏపీలో మాత్రం రూ.4 వేలు ఇస్తున్నాం. గిరిజనుల పెన్షన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు వెచ్చిస్తున్నాం.తల్లికి వందనం పథకం ఏజెన్సీ గిరిజనులకు ఎక్కువ లబ్ధిని చేకూర్చింది. ఇక్కడ ఒక్కో కుటుంబంలో ముగ్గురు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారు. వారిలో చదువుకున్న అందరికీ రూ.15 వేలు చొప్పున ఇచ్చాం.(పలువురి పేర్లు చదివారు.) 4,86,803 మంది పిల్లలకు రూ.643 కోట్లు ఇచ్చాం.ఏజెన్సీలో 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు ఇటీవలే విడుదల చేశాం.గిరిజన విద్యార్థుల సంక్షేమానికి రూ.1,337 కోట్లు వెచ్చించాం. ఏజెన్సీ విద్యాలయాల్లో 10o2 కూ డా పెడతాం. విశాఖ,విజయవాడ, తిరుపతి నగరా ల్లో స్టడీ సర్కిళ్లు పెట్టి రూ.4.5 కోట్లు అందిస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతిగృహాలుగా మారుస్తున్నాం." "అరకు కాఫీని నేనే ప్రమోట్ చేస్తున్నాను.ప్రపంచమంతటా మార్కెటింగ్ జరిగేలా చర్యలు చేపట్టాం. పారిసలో కూడా అరకు కాఫీ స్టాల్ పెట్టాం. ఇక్కడ ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తుండగా అదనంగా మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు వేయనున్నాం. 1.8 లక్షల ఎకరాల్లో చెర్రీ కాఫీ సాగు చేపట్టి 90 వేల టన్నుల ఉత్పత్తిని గిరిజనులు సాధిస్తున్నారు. ఏజెన్సీలో గంజాయి సాగును వైసీపీ అరికట్టలేకపోయింది.దీనివల్ల దేశవ్యాప్తంగా ఈ ప్రాంతానికి చెడ్డ పేరు వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులను నిర్మించి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నాం.ఈ ఏడాదిలోనే రూ.200 కోట్లతో 269 కిలోమీటర్ల రోడ్డు నిర్మించి 203గ్రామాలకు సౌకర్యం సమకూర్చాం." "గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్యం అందుబాటులో లేక రోగులను డోలీల ద్వారా తీసుకువెళుతున్నారు. ఈ సమస్య నివారణకు ఐదు ప్రాంతాల్లో (సీతంపేట, పార్వతీపురం,రంపచోడవరం,కేఆర్‌పురం, శ్రీశైలం) మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తున్నాం. వీటిని త్వరలోనే పూర్తిచేసి అందుబాటులోకి తెస్తాం.కొందరు డాక్టర్లు ఏజెన్సీకి రావడం లేదు. వారికి ఇన్సెంటివ్‌లు ఇచ్చి రప్పిస్తాం. పోస్టులన్నీ భర్తీ చేస్తాం.ఏజెన్సీలో సికిల్ సెల్ రోగులు 1,487 మంది ఉండగా వారికి నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్ ఇస్తున్నాం. గర్భిణులకు పోషకాహారం ఇస్తున్నాం.76 బర్త్ వెయింటింగ్ హాళ్లను బలోపేతం చేశాం. మరో 35 కొత్త భవనాలు నిర్మిస్తున్నాం." "రాష్ట్రంలో గిరిజన జనాభా 28.32 లక్షలు, కుటుంబాలు 8.41 లక్షలు. వారిలో 4.82 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో వారందరికీ రూఫ్ టాప్ సోలారు యూనిట్లు ఉచితంగా ఇస్తాం.



## రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘన నివాళి

**వజ్ర భారతి, విశాఖ ప్రతినిధి, ఆగస్టు 09:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీహెచ్ఈఎల్ హెచ్ఆర్ ఏజీఎం ఎస్.లీల, డీజీఎం చంద్రశేఖర్ అతిథులుగా విచ్చేశారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వాలు తోడ్పాటునందించాలని వివిధ కార్మిక సంఘాల నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో దామోదర్ భాషా, సరోజ్ పరిటా, ఎస్టీ, ఎస్సీ జనరల్ సెక్రటరీ కొల్లి దేవుడు, సీహెచ్ మురళీ, బీసీ నాయకులు సీతం నాయుడు, అల్సి అప్పలనారాయణ, ఎస్టీ అధ్యక్షులు జి.చినబాబు, బి.రామన్న, ఎస్.నీలకంఠారావు, జి.వెంకట్రావు, సింహాద్రి, తిరుపతిరావు, ఎన్. శ్రీనివాసరావు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు. 1992నుంచి పదేళ్ల పాటు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి ఆదివాసీల సమస్యల్ని ఆమోదం కమిటీ అధ్యయనం చేసిందని వారంతా గుర్తు చేశారు. 1994నుంచి 2014వరకు ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న ఏటా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## ఎమ్మెల్యే అంజిబాబు కు రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీలు

**సోదరాభావానికి ప్రతీకగా భారతదేశం అంత జరుపుకునే పండుగ రాఖీ పండుగ .. ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం , వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: సోదరాభావానికి ప్రతీకగా భారతదేశం అంత జరుపుకునే రాఖి పండుగ అనాదిగా వస్తుందని, స్త్రీని అక్కగా చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ , ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం బ్రహ్మ కుమారీలు ఎమ్మెల్యే అంజిబాబు కు రాఖీ కట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతిని, సోదరభావాన్ని పెంపొందించే పండుగే రాఖి అని గుర్తు చేశారు. ఈ రాఖి అనేది అన్న - చెల్లికి, అక్క%-%తమ్మునికి రక్షగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు.

## ఈనెల 11 న మోడల్ కెరీర్ సెంటర్, రాజమహేంద్రవరం వద్ద జాబ్ మేళాలి

రాజమహేంద్రవరం, వజ్రభారతి, ఆగష్టు 09, తూర్పుగోదావరి జిల్లా: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నగరంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈనెల 11వ తేదీన జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి హెచ్ . హరీష్ చంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపేనీలైన ఇన్నోవా సోర్స్, ఎస్ బి ఐ పేమెంట్, నవతా, ఆపాక్ ఫైనాన్సియల్ సర్వీస్ నందు గల పలు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఇందులో వివిధ ఉద్యోగాలలో పని చేయడానికి 10వ తరగతి , ఇంటర్, ఇతర ఏ డిగ్రీ చదివిన వారు, అనుభవం కలిగినా అధ్యాపకులకు 19 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. ఆ రోజున నిర్వహించే "జాబ్ మేళా" కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా హెచ్టిటిపిఎస్ ://టి ఐ ఎన్ వై యు ఆర్ ఎల్ . సిఓఎం/ జెఫ్ మే 25 నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు జాబ్ మేళా కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 11వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్, రాజమహేంద్రవరం వద్దకు రావాలని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాలకు "95332 21189" నంబర్ల ను సంప్రదించాలని సూచించారు. సంప్రదించాల్సిన సమయం ఉ.10.00 %శీ% సా.5.00 వరకు.

## విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు రాఖీ కట్టి సోదరభావం చాటిన హెూం మంత్రి అనిత





వజ్ర భారతి, విశాఖ ప్రతినిధి, ఆగస్టు 09:రక్షాబంధన్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హెూంమంత్రి అనిత రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆటోలో ప్రయాణించిన హెూంమంత్రి ఆటో డ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి, రాఖీ కట్టారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడంపై అభినందించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. కానిస్టేబుల్ పూర్తి సాయం అందిస్తామని హెూంమంత్రి అనిత అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా విశాఖ జైలుకు హెూం మంత్రి అనిత సందర్శన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శనివారం విశాఖపట్నంలోని కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైల్లోని యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. మంత్రి అనిత మొత్తం 30 మంది ఖైదీలకు స్వయంగా రాఖీలు కట్టి,వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పారు. మంచి-చెడులను యువత తెలుసుకోవాలన్నారు. మీకు బంగారు భవిష్యత్తు ఉందని,దాన్ని నాశనం చేసుకోకండి,అని మంత్రి అనిత అన్నారు. బ్రతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండుగను మీ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైళ్లశాఖ అధికారులకు కూడా రాఖీలు కట్టి సోదరీ స్నేహాన్ని పంచుకున్నారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆమె స్పష్టం చేశారు.

## ఘనంగా హీరో మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**అభిమానుల సమక్షంలో కేకు కట్ చేసిన మంత్రి సుభాష్**




అమలాపురం, వజ్రభారతి,ఆగస్టు 09 , తూర్పుగోదావరి జిల్లా: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో గడియార స్తంభం సెంటర్లో ప్రముఖ సినీ హీరో, సూపర్ స్టార్ మహేష్ బాబు 50 వ జన్మదిన వేడుకలు ఎం బి ఎఫ్ సి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరై అభిమానుల కోరిక మేరకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం నుంచి కోనసీమ జిల్లాలో మహేష్ బాబు అభిమానులు రక్తదాన శిబిరాలు ఏర్పాట్లు చేసి రక్తాన్ని దానం చేశారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు, కంటి పరీక్షలు నిర్వహించారు. అమలాపురంలో బారి కేక్ కట్ చేసి సూపర్ స్టార్ మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మహేష్ బాబు ప్యాన్స్ క్లబ్ నాయకులు (ఎంబీఎఫ్సి )సంసాని రమేష్, దొంగ శ్రీను ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని రక్తదానం చేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం సంతోషకరమన్నారు. హీరో మహేష్ బాబు కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లం రాజు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## సోదర భావాన్ని పెంపొందించే రక్షాబంధన్

**వెల్లడించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**

**ఎమ్మెల్యే కార్యాలయంలో రాఖీ వేడుకలు**




**తణుకు, వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి** : కుటుంబాల్లో సోదర భావంతోపాటు అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ నిలస్తుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలోని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి కుటుంబంలో పెద్దన్నయ్యగా, పెద్ద కొడుకులా సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా తల్లికి వందనం పథకంతోపాటు మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు గుర్తు చేస్తున్నామన్నారు. సోదరభావంతో మహిళలకు సంక్షేమాన్ని అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## సోదర, సోదరీమణుల మధ్య రక్షాబంధన్ కార్యక్రమం

వీరవాసరం, వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: ఒక చెల్లి ఒక అన్నయ్యకు కట్టే ..సిల్కు తాడు కాదు రాఖీ అంటే ? ఒక్క అక్క తమ్ముడికి కట్టే .. దారపు పోగు కాదు రాఖీ అంటే ? నమ్మకాన్ని కోరుతూ..సోదరి కట్టే ప్రేమసూత్రం. నా సోదరుడికి ..ఏ కష్టం రాకూడదని ... శాసిస్తూ కట్టే రక్షణ కవచం..రాఖీ తల్లిదండ్రుల లేకున్నా ..అన్ని తానై ఉంటానంటూ .ఓ అన్నయ్య చెల్లికి ఇచ్చే వాగ్దానం..ఓ తమ్ముడు అక్కకి చేసే కృతజ్ఞతాభివందనం రిఖీరక్షాబంధన్ ను పురస్కరించుకుని జిల్లాలోను ,అదే విధంగా వీరవాసరం మండలంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంట రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం నిర్వహించారు. అక్క, చెల్లెల్లు అంతా కలిసి వారి తమ్ముళ్లు, అన్నలకు రాఖీలను కట్టి దీవెనలు తీసుకున్నారు. ఒకరికొకరు తోడునీడగా ఉంటామంటూ భరోసానిచ్చుకుంటూ స్వీట్లు తినిపించుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య రక్షాబంధన్ కార్యక్రమం ప్రేమ, గౌరవం, ఆప్యాయత, అనురాగాలను పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిన జనసేన



**వజ్ర భారతి: 09, ఆగష్టు: వెలేరుపాడు:** ( రిపోర్టర్ బాబ్జి):ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా వెలేరుపాడులోని పలు ఆదివాసి సంఘాలకు జనసేన పార్టీ తరుపున మండల అధ్యక్షులు గణేశుల. ఆదినారాయణ వారందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారికి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి చాలా గొప్పదని వారి పాటలు,నృత్యాలు, చేతిపనులు,ఆచారాలు, నమ్మకాలు వారి సంస్కృతిలో ఒక భాగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోట్ల. మోహన్ దొర, పోడియం. తులసి,దేవిరెడ్డి. సుధాకర్, కేచ్చేల.రవీంద్ర రెడ్డి, కోర్రి. కౌశిక్, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జి కొవ్వాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మనుగడకు పోరాటాలే మార్గం

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్**



జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఆగస్టు 09: వ్యవసాయ రంగంలో రైతులు మనుగడ సాగించాలంటే పోరాటాలు తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ అన్నారు. శనివారం జీలుగుమిల్లిలోని సుందరయ్య కాలనీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం, పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేలా ఉన్నాయని, ఈ కార్పొరేటీకరణను వ్యతిరేకించాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పొగాకు, ఆయిల్ పామ్, మిర్చి, మొక్కజొన్న, కోకో వంటి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. చిన్న, సన్నకారు రైతులకు వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని, పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, చిట్టిబొమ్మ కొండలరావు, కారం నాగదుర్గ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

రావులపాలెం , వజ్రభారతి, ఆగష్టు 09, తూర్పుగోదావరి జిల్లా: సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా రావులపాలెంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం లో యువ నాయకులు బండారు సంజీవ్ పాల్గొన్నారు.సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, చాంబర్ ఆఫ్ కామర్స్ , సి ఆర్ సి రోడ్డు , లో రావులపాలెం టౌన్ అధ్యక్షుడు కుడిపూడి ఫణి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు తనయుడు, యువ నాయకులు బండారు సంజీవ్ హాజరై రక్తదాన శిబిరానికి శ్రీకారం చుట్టారు.సంజీవ్ మాట్లాడుతూ సూపర్ స్టార్ మహేష్ బాబు మాత్రమే కాదు, ఆయన అభిమానులు కూడ ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటారు. రక్తదానం వంటి సేవతో ప్రాణాలను రక్షించడం నిజమైన మహాత్కార్యం" అని కొనియాడారు . రావులపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వచ్చిన యువత ఉత్సాహంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరు సతీష్ రాజు , రావులపాలెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ , యువ నాయకులు అమలాపురం పార్లమెంటరీ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి దాట్ల రాకేష్ వర్మ , ఎన్టీఆర్ ఫ్యాన్స్ పంపన సతీష్ జనసేన నాయకులు అంబటి కిషోర్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఈ సందర్భాన్ని స్మరణీయంగా మార్చిన అందరి అభిమానులకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయత... అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ

శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ఎం.వీరబాబు ఆగస్టు :- 9:రాఖీ పండగ అంటే సోదరి సోదరుడు మధ్యన ప్రేమానుబందానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి నాడు రాఖీ పండుగను జరుపుకుంటారు. మండలంలో రాఖీ పండుగను అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్లు కలుసుకొని తమ మధ్యనున్న అనుబంధానికి గుర్తుగా రాఖీని కట్టి జీవితాంతం ఒకరికి ఒకరు తోడుగా ఉందామని స్వీట్లు తినిపించి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలో వైసీపీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని కుమార్తె ఆద్య తన అన్నయ్యకు రాఖీ కట్టి స్వీటు తినిపించి ఆనందం పంచుకుంది.

## గాంధీజీ విగ్రహం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: శనివారం భీమవరం బాంబే స్వీట్స్ కూడలిలోని గాంధీజీ విగ్రహం వద్ద దాత బాంబే స్వీట్స్ యాజమాన్యం పోతూరి బాపిరాజు చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహం ప్రాంగణంలో లాన్, మొక్కలు ఏర్పాటు, వాటర్ ఫౌంటెన్, పెయింటింగ్, బ్యాక్ డ్రాప్ పనులపై ఆరా తీశారు. ఆగస్టు 15 నాటికి చేపట్టిన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంలో బాంబే సీట్స్ యాజమాన్యం దాత పోతూరి బాపిరాజు, తదితరులు ఉన్నారు.



# వెలేరుపాడు లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**వజ్ర భారతి: 09, ఆగష్టు:వెలేరుపాడు : ( రిపోర్టర్ బాబ్జి ):** ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పోలవరం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పోలవరం డివిజన్ కార్యదర్శి కట్టం. ముత్యాలరావు అధ్యక్షతన 100, మందితో శనివారం సదస్సు జరిగింది.సభను ఉద్దేశించి మాస్ లైన్ జిల్లా నాయకులు సిరికొండ. రామారావు, గడ్డల.ముత్యాలరావు కరటం. వీరాస్వామి మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9,న జరపాలని నిర్ణయించిందని, ఒకప్పుడు స్వతంత్రంగా స్వేచ్ఛగా అడవులను అనుభవించే జీవించిన ఆదివాసీలను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని ఆక్రమించినప్పుడు 75,సార్లు తిరుగుబాట్లు చేసి వారి హక్కులును కాపాడుకున్నారని అన్నారు. కానీ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1980 ఆదివాసి నాటి హక్కులను కాలరాస్తూ ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి ఆదాని అంబానీలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న నూతన సవరణ చట్టం రద్దు చేయాలని,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జీవో నెంబర్ 3 అమలు చేయాలని,ఆదివాసి నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులు అవుతున్న గిరిజనులకు న్యాయం చేయాలని వారి హక్కులు కాపాడాలని. చతిస్గడ్ నరమేధం మణిపూర్ తదితర ఈశాన్య రాష్ట్రాల ఆదివాసీలపై నిర్బంధం ఆపాలని. ఆదివాసి గిరిజనులందరూ సంఘటితంగా విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని సాంస్కృతిక సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల పురం సర్పంచ్ సోడే.విజయ నార్లవరం ఎంపిటిసి కరటం.రత్తమ్మ, పార్టీ డివిజన్ నాయకులు ఆశి. లక్ష్మయ్య ఊకె.వెంకట్, రాముడు, కారం. సత్యవతి. కుంజ.సత్తిబాబ, కారం. బాబురావు, అరుణోదయ నాయకులు రవ్వ.వెంకటేష్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవమాసాలైనా కష్టాలను
# కడుపులోనే దాచుకున్నాం!

### మా ఇంటా సంతోషాలు, చిరునవ్వులు చిందేలా ఆదుకోండి!!

### కూటమి నేతల్ని వేడుకున్న 'ఆరోగ్యసహాయకుల' కుటుంబాలు

### ముఖ్యమంత్రి సహా ముఖ్యనేతలకి లేఖలు రాసిన జీ.వీ.వీ.ప్రసాద్

**భీమవరం , వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్యసహాయకులను ఉద్యోగాల నుంచి తొలగించి తొమ్మిదో నెలొచ్చింది. ఈ నవమాసాలూ కష్టాలను, కన్నీళ్లనూ తమ కడుపులోనే దాచుకొని అష్టకష్టాలతో బ్రతుకీడుస్తున్న తమను కూటమి ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ కూటమి నేతలకు కన్నీటి లేఖలు రాసారు. ఇందుకు సంబందించిన వివరాలను భీమవరంలో శనివారం పత్రికల వారికి ప్రసాద్ తెలియజేసారు. గత డిసెంబర్ 5 న తొలగించిన రాష్ట్రంలోని 920 మంది ఆరోగ్యసహాయకుల కుటుంబాల దయనీయ పరిస్థితిని వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయిడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు మొత్తంగా కూటమి ప్రభుత్వ నేతలకు లేఖలు రాసానని ప్రసాద్ ఈ సందర్భంగా వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలు చేస్తూ వాటిని కోల్పోయిన వారంతా యాభై ఏళ్ళు వయస్సు పైబడ్డ వారేనని, ఈ వయస్సులో ఏళ్ల తరబడి నమ్ముకుని చేస్తున్నా ఉద్యోగం ఉన్నపళంగా పోతే వారి మీద ఆదారపడ్డ కుటుంబాలు, వృద్ధులైన తల్లీతండ్రులు గత ఎనిమిది నెలలుగా చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారన్నారు. తీవ్ర ఆందోళనతో తమ బ్రతుకులేమిటన్న శేష ప్రశ్నలతో వారంతా కుప్పకూలిపోతూ, ఉద్యోగాలు కోల్పోయామన్న బాధ, వేదనతో రాష్ట్రంలో ఇప్పటికే పదిమంది




ఆరోగ్యసహాయకులు గుండెలాగిపోయాయని ఆయన గద్గధ స్వరంతో తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా కలుగజేసుకుని, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆరోగ్యసహాయకుల ఖాళీల వివరాలన్నింటినీ ప్రభుత్వం కోర్టుకు సమర్పించడమే కాకుండా మెరిట్ ఆధారంగా న్యాయబద్ధంగా అందరినీ తిరిగి నియామకం చెయ్యాలని విన్నవించారు. ఉద్యోగాల రాక కోసం జీవన్మరణ సమస్యగా చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అందరికీ త్వరగా పునర్జన్మను కల్పించాలని ముఖ్యమంత్రితో సహా కూటమి నేతల్ని ప్రసాద్ కన్నీటితో అభ్యర్థించారు.



## కొవ్వూరు రోడ్డు ప్రమాద ఘటనలో మృతులకు సంతాపం తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతదేహాల పరిశీలన.. ప్రమాద ఘటనపై ఆరా.. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి దుర్గేష్

ప్రయాణాల సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచన



నిడదవోలు , వజ్రభారతి, ఆగష్టు 09, తూర్పుగోదావరి జిల్లా: కొవ్వూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు దినసరి కూలీలు మృతి చెందడంపై మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే పెరవలి మండలం కానూరు అగ్రహారం కి చెందిన దవులూరి సుబ్రహ్మణ్యం (44), లంకే ప్రసాద్(26)లు శనివారం తెల్లవారుఝామున 6.30 గం.లకు కడియపు లంకలో పూల కుండీల లోడ్ పనికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా విజ్జేశ్వరం -సీతంపేట సమీపంలో రంగా విగ్రహం దగ్గర వెనకనుండి వస్తున్న లారీ బలంగా బైక్ ను ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానికులు వారిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ హుటాహుటిన కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఘటనపై వివరాలు ఆరా తీశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబాలకు చెరో రూ.10000 ల వ్యక్తిగత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరపున వారికి సాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రయాణాల సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఏ కుటుంబానికి ఈ పరిస్థితి రావొద్దని ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనం వేలం



తణుకు, వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: తణుకు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన టీవీఎస్ జంపర్ 125 బిసి ద్విచక్ర వాహనమునకు ఈ నెల 14 తేదీన ఉదయ సుమారు 11.00 గంటలకు తణుకు సజ్జాపురం కో యాక్సియల్ రోడ్ లో గల నందు గల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలం నిర్వహించబడును.వాహనం వివరములు ఎలా ఉన్నాయి . టీవీఎస్ జంపర్ -125 సి సి.2023 మోడల్ వైలెట్ కలర్ గవర్నమెంట్ వారు నిర్ధారించిన కనీస ధర రూ 50,000 ఈ ధర మీద బహిరంగ వేలంలో ఎవరైతే ఎక్కువ ధరకు పాడతారో వారికి వాహనం కేటాయించబడుతుంది. ముఖ్య గమనిక..వాహనం పాడిన ధర మీద 18 శాతం జీఎస్టీ చెల్లించవలెను .వాహనం పాడిన ధర , జీఎస్టీ కూడా అదే రోజు వెంటనే చెల్లించవలసి ఉంటుంది. మీ ఆధార్ కార్డుతో స్టేషన్కు హాజరు కాగలరు.మరిన్ని వివరములకు తణుకు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 9440902436 వారిని సంప్రదించగలరు.

## గాలి వానకు షాప్ పై కూలిన చెట్టు



వజ్ర భారతి : 09, ఆగష్టు : వెలేరుపాడు : ( రిపోర్టర్ బాబ్జి ):వెలేరుపాడు మండలం లో శనివారం సాయంత్రం వొచ్చిన గాలి వానకు పాత గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న చెట్టు నంబూరి.పుల్లారావు షాపు అయిన సాన్విత ఇంటర్నెట్ షాపు మీద చెట్టు కూలటం తో షాపు పైన ఉన్న రేకులు, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం అవ్వడం జరిగినది. అదే సమయం లో షాప్ యజమాని, కస్టమార్స్ ఉండటం తో ఒకే సారి భయభ్రాంతులకు గురి అయ్యామని అని తెలిపారు. రక్షా బంధం రోజు మాకు కట్టిన రక్షాబంధన్ వల్లే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అని తెలిపారు.

# శారీరక , మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో ముఖ్యం.....

### పోలీసు క్రికెట్ లీగ్ ప్రారంభంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం , వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది ఎదుర్కొను ఒత్తిడిని తగ్గించి, వారిలో నూతనోత్తేజాన్ని నింపి, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో భీమవరం డిఎన్నార్ కళాశాల క్రికెట్ క్రీడా మైదానంలో రెండు రోజులపాటు జరగనున్న పోలీస్ క్రికెట్ లీగ్ ను శనివార జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ , బ్యాడ్మింటన్ వంటి ఆటలను నిర్వహించి, పోలీసు సిబ్బందికి ఉండే నిత్య ఒత్తిడిని తగ్గించి, జట్టు స్ఫూర్తిని, క్రమశిక్షణను, సత్సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో వివిధ క్రీడా పోటీలను నిర్వహించనున్నారు.ఈ క్రీడా పోటీలలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు , విభాగాల నుంచి పలు టీమ్‌లు పాల్గొంటున్నాయి. ప్రధానంగా క్రికెట్లో ఎస్పీ ఎలెవన్ టీం, నర్సాపురం



ఎలెవన్ టీం, భీమవరం ఎలెవన్ టీం , తాడేపల్లిగూడెం ఎలెవన్ టీం అను పేర్లతో ఏర్పడిన నాలుగు ప్రధాన టీంలు తలపడనున్నాయి. టోర్నమెంట్ లో మొదటి మ్యాచ్‌ను ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , జిల్లా పోలీస్ అధికారుల సమక్షంలో బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు సిబ్బందికి ఉండే తీవ్రమైన ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు ఒక ఉత్తమ సాధనమన్నారు. ఈ పోటీల ద్వారా సిబ్బంది కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కూడా పొందుతారన్నారు. ఇది వారిలో జట్టు స్ఫూర్తిని, క్రమశిక్షణను, సత్సంబంధాలను పెంపొందిస్తుందని, ఇది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కూడా ఉపకరిస్తుందని అన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.జయసూర్య , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ , కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు , పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదరికం నుండి బయటకు రావాలంటే ఒక్క విద్యతోనే సాధ్యం

భీమవరం, వజ్రభారతి ,ఆగస్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: ఆర్థికంగా, సామాజికంగా బలపడాలంటే విద్యతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భీమవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేదరికం నుండి బయటకు రావాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమని అన్నారు. గిరిజనుల జీవన విధానమును నేను చాలా దగ్గర నుంచి చూడటం జరిగినదని అన్నారు. రంపచోడవరంలో పని చేసినప్పుడు గిరిజనులకు న్యాయమైన విద్య, వైద్యంతో పాటు వారికి జీవనోపాధి కల్పించేలా కృషి చేయడం జరిగిందన్నారు. మీరందరూ మెరుగైన విద్యనభ్యసించుటకు సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారని, మంచిగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. బ్రిటిష్ పాలనలో గిరిజనులపై చేసిన అరాచకాలను ఎదిరించి నాయకత్వం వహించిన కొమరం భీం ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులతో అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, వసతి గృహం అధికారి డి.శ్రీనివాస్, సిబ్బంది జి.దుర్గారావు, బి. కమల కుమారి, శ్యామ్, శరత్, హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడి లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**రౌతులపూడి, వజ్రభారతి ప్రతినిధి సలీమ్, ఆగస్టు 09 :** రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రౌతులపూడి గ్రామ శివారునున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి పతాకం ఆవిష్కరించారు ఈ సందర్భంగా గంటి మల్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా ఆనందకరంగా ఉందని ప్రపంచంలో నలుమూలలలో ఉన్న ఆదివాసి సోదరులందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటి మల్ల అప్పారావు, వి నాగరాజు, వి దాలియా దొర, వి బుజ్జి బాబు, జి రాజబాబు, వి రాంబాబు, అశోక్, రాజేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డ అందరూ క్షేమంగా ఉండాలి



తణుకు , వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: అక్క, చెల్లెమ్మలందరికీ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలందరూ పిల్లాపాపలతో చల్లగా ఉండాలని, ప్రతి ఇల్లు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు.. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రాఖీ పండుగను తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తణుకు నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, మమత యాదవ్ తదితర మహిళలు కారుమూరికి నుదుటిన కుంకుమ పెట్టి అనంతరం రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కారుమూరి వారికి మిఠాయిలు అందచేశారు.

# ఆడపడుచులకు అన్నగా..అండగా..ఉంటా





### అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

### మంత్రి సుభాష్ కు రాఖీ కట్టిన మహిళలు

**రామచంద్రపురం, వజ్రభారతి,ఆగస్టు 09, తూర్పుగోదావరి జిల్లా :** ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగుల్లో ఆడపడుచులకు అన్నగా.. అండగా.. నిలిచి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని రాజగోపాల్ థియేటర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని మహిళలు ఆధ్వర్యంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సమక్షంలో కేకు కట్ చేసి తెలుగింటి ఆడపడుచులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. తమ సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం రామచంద్రపురం లో త్వరలోనే పలు శిక్షణలు ఇస్తామన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఏనాటి బంధమో తెలియదు కానీ ఇంతమంది ఆడపడుచులు నా క్షేమం కోరుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మహిళల సంక్షేమం కోసం దీపం పథకం, తల్లికి వందనం

## నల్లీ క్రిక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే నాయకర్



నరసాపురం , వజ్రభారతి, ఆగస్టు, 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: చిన మైనవాని లంక గ్రామంలో గల నల్లీ క్రిక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం నల్లీ క్రిక్ ప్రాంతాన్ని పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే నాయకర్ , ఆర్ , బి అధికారులతో నల్లీ క్రిక్ ప్రాంతంలో వంతెన నిర్మాణం పనుల జాప్యం పై కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ నల్లీ క్రిక్ ప్రాంతంలో తరుచు ప్రమాదాలు జరగడం బాధాకరం అని అన్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ , ఇతర అధికారులకు సూచించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుతో నల్లీ క్రిక్ సమస్యపై చర్చించామని, త్వరలో ఈ ప్రాంతంలో వంతెన నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార చైర్మన్ కొల్లు పెద్దిరాజు, సర్పంచ్ ఒడుగు ఏసు బాబు, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, టిడిపి నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమ, ఆర్ , బి డి. ఇ. జి. వి. ఎస్ కిరణ్ కుమార్, తహసీల్దార్ అయితం సత్య నారాయణ, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వావిలాల సరళా దేవి ఇంట రాఖీ పండుగ

పాలకొల్లు , వజ్రభారతి , ఆగస్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: రాఖీ పండుగ సందర్భంగా వావిలాల సరళా దేవి ఇంటి వద్ద రాఖీ పండుగ ఆమె సోదరులతో సోదర సమానులతో ఈ పండుగ వేడుకగా నిర్వహించారు. ముందుగా ఆమె సోదరులు కత్తుల నరసింహారావు, వెంకన్న బాబు కు అదేవిధంగా దోమ్మేటి సుధాకర్ కి, బిజెపి అధ్యక్షుడు నాగరాజు,వింజమూరి సుబ్రహ్మణ్యం, ఆకురాతి శ్రీనివాస్, తాడిపూడి మారుతీరావు, సప్పారాజు , సూరాసాహెబ్,అంబటి సత్యనారాయణ , ఆకుల ప్రసాద్, కాళి సత్తిబాబు తదితరులకు రాఖీ కట్టి, స్వీట్స్ ఇచ్చి హరతి ఇవ్వగా అందరూ ఆమె కు అక్షింతలు వేసి రక్ష గా వుంటామని ఆమె కు ఆశీసులు అందించినారు. అనంతరం రమేష్ కి మహిళలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ మన సంస్కృతి లో భాగమైన ఈ రాఖీ పండుగ సొదర సోదరి మధ్య అందమైన అనురాగం, ఆత్మీయత తో కూడిన ఈ పండుగ కుంటుబ బందాలు మరింత బలపడి చక్కని వాతావరణం నెలకొంటుంది అని పూర్వం ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడికి రాఖీ ని సుభద్ర కట్టినట్లు గా, యుద్ధాల సమయం లో రాణులు ఇతర దేశాల రాజు లకు రాఖీలు పంపి యుద్ధం ఆపే ప్రయత్నం చేశారు అని రాఖీ ప్రతి మహిళకు రక్షణ కవచం అని వివరించారు. అనంతరం ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన సొదరి సరళా దేవి కి సుధాకర్ హార్షం వ్యక్తం చేస్తూ రక్షా బంధన్ విలువ లను తెలియ పరిచారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సాయి శ్వేత హాస్పిటల్ కేర్ కమిటీ అవగాహన



తణుకు, వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సాయి శ్వేత హాస్పిటల్ కేర్ కమిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తణుకు పట్టణములో సాయి శ్వేత హాస్పిటల్ నందు తణుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కేర్ కమిటీ ఆల్కహాల్ , డ్రగ్స్,ఇతర మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ నిమ్మల సత్యనారాయణ , ఎమ్.ఎస్ డాక్టర్ శీలం, అశ్విన్ కుమార్ ఎమ్ ఎస్ పాల్గొని ఆల్కహాల్ , డ్రగ్స్ వల్ల మానవుని ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు .ముఖ్యంగా వీటిని సేవించిన ఐదు నిమిషాల్లోనే మెదడు మీద ప్రభావం చూసి మనిషి విచక్షణను కోల్పోయేలాగా చేస్తాయని, మానవుడిలో ఆల్కహాల్ ముఖ్యంగా కాలేయం మీద ప్రభావం చూపి ఫ్యాటీ లివర్, లివర్ సి ర్రోసిస్ వంటి అనారోగ్య సమస్యలతో పాటు గొంతు సంబంధమైన , జీర్ణ వ్యవస్థ సంబంధమైన అనారోగ్యాలు, హృదయ సంబంధిత కండరాలు దెబ్బ తినటం, రక్తపోటు , మధుమేహం నియంత్రణలో లేకపోవడం, మానవ శరీరంలో కార్సోజెనిక్ పదార్థాల యొక్క సాంద్రత పెరిగి వివిధ రకాల క్యాన్సర్లు చుట్టుముట్టటం జరుగుతుందని ప్రజలకు ఈ సందర్భంగా వివరించటం జరిగింది. డి అడిక్షన్ సెంటర్స్ లో నిష్ణాతులైన వైద్యుల సమక్షంలో తగిన చికిత్స తీసుకుంటే ఈ వ్యసనం నుండి బయటపడటం పెద్ద అసాధ్యమే మీ కాదని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ సమావేశంలో తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి మాదకద్రవ్యాల వలన కలిగే వ్యక్తిగత, సామాజిక దుష్ప్రభావాలను సైతం వివరించారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కంచి సురేష్ ను సన్మానించిన టిడిపి నాయకులు



ఓడి చెరువు,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగష్టు 09:-పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులైన, కంచి సురేష్ ను మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో, టీడీపీ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, టీడీపీ పార్టీ కోసం ఎన్నోఏళ్లుగా కష్టపడి పనికచేస్తున్న సురేష్ ను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించడం చాలా సంతోషకరంగా ఉందని,టీడీపీ పార్టీలో కష్టపడి పని చేసిన వారిని పార్టీ తప్పకుండా, గుర్తిస్తుందనడానికి ఇదొక నిదర్శనం అని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కంచి సురేష్ మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నన్ను గుర్తించి,నాపై నమ్మకముంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వానికి,నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జరిపిటి అంజినప్ప,బీజేపీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, సుధాకర్ రెడ్డి,మైనార్టీ సెల్ నాయకులు మండోజీ ఆరిఫ్ ఖాన్, టీడీపీ ఎస్సి సెల్ నాయకులు బడిషం సురేష్,రంగారెడ్డి, కుంచెపు ఆంజనేయులు,నిమ్మల ఆంజనేయులు,ముద్దలపల్లి శ్రీనివాసులు,పీట్ల సుధాకర్,నిమ్మల అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## సుబ్బారెడ్డి సాగర్ నుండి సాగు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### ఘన స్వాగతం పలికిన సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు

ప్రత్తిపాడు,(వజ్రభారతి ప్రతినిధి ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఆగస్టు, 9:-రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేయాలి గాని దండగలా చేయకూడదని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని సుబ్బారెడ్డి సాగర్ సాగునీటి ప్రాజెక్టు జలాలను రైతాంగానికి ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా విడుదల చేసారు.సుబ్బారారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభకు పూర్ణకుంభం, పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పదివేల ఎకరాల ఆయకట్టు గల సుబ్బారెడ్డి సాగర్ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రూ. 16 లక్షల వ్యయంతో పాపయ్య డ్యామ్ నిర్మించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పలు సంక్షేమ పథకాలతో పాటు అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతుల ఖాతాలో పెట్టుబడులు పెట్టే సమయానికి ఏడు వేల రూపాయల జమసేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యాళ్ళ జగదీష్,మంతెన వెంకటరమణ,లొండ లోవరాజు,వరుపుల రామకృష్ణ,సత్యంశెట్టి సీతబాబు, యర్రాబత్తుల గోవిందనాయుడు,తటవర్తి సుబ్బారావు,వనపర్తి సత్యనారాయణ,దాట్ల అప్పన్నబాబు,బొల్లు కొండబాబు,బొల్లు సోమన్నదొర,బొల్లు వెంకటేశ్వరరావు,సుంకర సోమరాజు,దిడ్డి సుబ్బారావు,దలే నూకరాజు,సారిపల్లి నూకరాజు,లొండ లోవరాజు,ఇరిగేషన్ జెఈ టి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మిడి నూకరాజు ను కుటుంబాన్ని పలకరించిన మురళిరాజు




ప్రత్తిపాడు,(వజ్రభారతి ప్రతినిధి ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఆగస్టు, 9:- ప్రతిపాడు మండలం ప్రత్తిపాడు ప్రభుత్వ హాస్పిటల్లో అనారోగ్య కారణంగా జాయిన్ అవ్విన ధర్మవరం గ్రామానికి చెందిన గుమ్మిడి వర తండ్రి నూకరాజు ని పలకరించి ఆరోగ్యం పరిస్థితిని డాక్టర్ సౌమ్య ని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ ను సంప్రదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు అండ్ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు అండ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,నానిపల్లి వెంకన్న ,మారెళ్ళ అప్పన బాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వేణు గోపాల స్వామి ఆలయంలో ముద్రగడ ఆరోగ్యం కోసం పూజలు

ప్రత్తిపాడు / శంఖవరం వజ్ర భారతి ప్రతినిధి. ఎం. వీరబాబు ఆగస్టు :- 9 : మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఓమ్మంగి గ్రామం లో 11వ శతాబ్దంలో ప్రసిద్ధిగాంచిన వేణుగోపాల స్వామి ఆలయంలో వైసీపీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని ఆధ్వర్యంలో ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించాలని అభిమానులు వేణు గోపాల స్వామికి పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో ముద్రగడ పద్మనాభం నీతి నిజాయితీలతో ప్రజలకు సేవలు అందించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ముద్రగడకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పన రాంబాబు, సుంకర సూరిబాబు చుక్కా రమణ, కొప్పన కోటేశ్వరరావు, గొల్లపల్లి దొరబాబు,దువ్వ వెంకన్న బాబు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



ఎస్పీకి రాఖీ కట్టిన పలువురు చిన్నారులు, మహిళలు మరియు బ్రహ్మ కుమారీలు...

### శక్తి యాప్ రూపంలో సోదరుడి స్థానంలో పోలీసు శాఖ మహిళలందరికీ రక్షణగా ఉంటుందన్న జిల్లా ఎస్పీ

భీమవరం , వజ్రభారతి, ఆగస్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పలువురు చిన్నారులు, మహిళలు, బ్రహ్మ కుమారీలు ఎస్పీకి రాఖీ కట్టి తమ సోదర ప్రేమను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారికి స్వీట్స్ పంచి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ రాఖీ అనేది కేవలం ఒక దారం కాదని, అది సోదరి భద్రతకు సోదరుడు ఇచ్చే ఒక హామీ అని పేర్కొన్నారు. ఈ రక్షా బంధన్ పండుగను పురస్కరించుకుని, జిల్లాలోని మహిళలు మరియు బాలికలందరికీ సోదరుడి స్థానంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ రక్షణగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మహిళలకు భద్రత కల్పించడంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి ఎస్పీ వివరించారు. ఈ యాప్‌ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు, కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా పోలీసులకు సమాచారం అందుతుందని, తద్వారా వేగంగా సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ధైర్యాన్ని కూడా ఇస్తుందని చెప్పారు.జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని, ఏ సమస్య వచ్చినా నిస్సంకోచంగా పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ కోరారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటానికి ప్రజలందరి సహకారం అవసరమని, ముఖ్యంగా మహిళలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోసంచేసిన కూటమి ప్రభుత్వంపై ప్రజానీకం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు



తణుకు , వజ్రభారతి, ఆగష్టు 09, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: సూపర్‌సిక్స్ తదితర హామీలు గుప్పించి మోసంచేసిన కూటమి ప్రభుత్వంపై ప్రజానీకం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 23వ వార్డు ఇన్‌చార్జ్, జిల్లా కేంద్ర ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ దాట్ల సుందరరామరాజు నివాసంలో శనివారం కాఫీ విత్ కారుమూరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన మోసాన్ని ఏపీ ప్రజానీకం పూర్తిగా గుర్తించారని, ఏ గడపలోకి వెళ్లినా కూటమి ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమల్లోకి వచ్చిన రోజు నుంచి సంక్షేమం ఇవ్వకపోగా ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే గొంతునొక్కే ధోరణితోపాటు దాడులు, కేసులకు తెరతీయడంతో ప్రజలు గుట్టుగా ఉన్నారన్నారు. నేడు ఆ పరిస్థితులు పోయాయని ఏ గడపలోకి వెళ్లినా జగన్ ఉన్నప్పుడే బావుండేదని ఈ ప్రభుత్వం వచ్చాక ఏ సహకారం లేకుండా పోయిందంటూ దుమ్మెత్తిపోస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏమి ఒరగబెట్టిందని సుపరిపాలన తొలి అడుగు అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రజలు ఎదురుతిరిగి తరిమి కొట్టే రోజులు రానున్నాయని అన్నారు. పార్టీ శ్రేణులంతా ఇకపై ప్రజల్లోనే ఉంటూ వారికి రావాల్సిన సంక్షేమాన్ని అందించేలా పోరాడాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు చేస్తున్న అరాచకాలు, మోసం, వంచన ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా పనిచేయాలన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనినకల ముందు ఇచ్చిన హామీలన్నీ 6నెలల వ్యవధిలో 90 శాతం అమలుచేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ విభాగ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు జల్లూరి జగదీష్, నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మోహర్ అన్సారీ, మమత, వీరమల్లు ఫణీంద్రకుమార్, పుల్లెపు సూర్యచంద్రరావు, బిరుదుకోట చింతన్న, గెద్దాడ శ్రీకాంత్, గారపాటి సత్యనారాయణ, యారబాటి రామకృష్ణ, షేక్ జిలానీ, కొమ్మోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక 'రాఖీ' పండుగ




ఓడి చెరువు,వజ్ర భారతి ఆగస్టు 09:-అన్నా చెల్లెళ్ల అనుబందానికి ప్రతీకైన రాఖీపౌర్ణమి వేడుకలను మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం ప్రతి అక్క,చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి ఈ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.రాఖీ జరుపుకునేందుకు పండితులు సూచించిన శుభ గడియలలో చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే శ్రావణ పౌర్ణమి రోజున ఈ వేడుకలను నిర్వహిస్తుంటారు. చిన్నారులు మొదలుకొని,వృద్ధుల వరకు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రాఖీ కట్టించుకున్న ప్రతి సోదరుడు తమ సోదరికి ఆర్థిక పరిస్థితులకు అను గుణంగా బహుమతులను,నగదును, వస్త్రాలను అందజేయడం విశేషం. రాఖీ పౌర్ణమి వేడుకలు కూడా పండుగ వాతావరణాన్ని తలపించింది.సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం తన సోదరుల వద్దకు వెళ్లి,రాఖీలు కట్టి మిఠాయి తినిపించి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా సోదరీ,సోదరులు మాట్లాడుతూ అన్నా చెల్లెళు ,,అక్కా సోదరుడు అనుబందానికి ప్రతీక రాఖీ వేడుకలన్నారు.సోదరులు జీవితాంతం రక్షగా నిలవాలని సోదరీమణులు రాఖీ కడతారన్నారు.అక్కాచెల్లెళ్లకు జీవితాంతం రక్షగా భరోసా ఇవ్వడమే రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశమన్నారు.రాఖీ పండుగ సందర్భంగా ఇంటింటా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.



## రోహిణి హాస్పిటల్ ఆధ్వర్యంలో బోడసకుర్రులో ఉచిత వైద్య శిబిరం

**అల్లవరం వజ్ర భారతి, ఆగష్టు9:** బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లెపాలెం గ్రామంలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు అధ్వర్యలో రోహిణి తల్లి పిల్లల హాస్పిటల్ యాజమాన్యం, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, ఎంబీబీఎస్, ఎమ్ డి,డి సి హెచ్, వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు అన్ని రకముల వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.అనంతరం పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి మాట్లాడుతూ రోహిణి ఆసుపత్రి డాక్టర్ మూర్తి మాగ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించాలని కోరినవెంటనే డాక్టర్ మూర్తి స్పందించి పల్లిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృత్ణతలు తెలియజేశారు.ముఖ్యం ఈ ప్రాంతంలో మెడికల్ క్యాంప్ పెట్టడానికి గల ముఖ్య కారణం వరదలో వచ్చే సమయం అందుకే ఈ గ్రామంలో ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు అత్యంత అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో అని అన్నారు.మరలా డాక్టర్ మూర్తి సహాయంతో బోడసకుర్రు గ్రామంలో మరో సారి ఉచిత వైద్య సేవలు అందించాలని రోహిణి డాక్టర్ మూర్తి నీ కోరారు.

## ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శం

### ఆదివాసీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



గోరంట్ల,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 09: ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలనీ,వారి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని,జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.శనివారం గోరంట్ల పట్టణం లోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో,జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో,జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆదివాసీలు ప్రకృతితో ఏకీభవించి జీవన సౌహార్దంతో ఉంటారని,వారి జీవన విధానం సమాజానికి ఆదర్శమని అన్నారు.వారసత్వ భాష,నృత్యం, సంప్రదాయాలు,వ్యవసాయ పద్ధతులు వంటి వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత, మన అందరి పై ఉందని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులేనని గుర్తుచేశారు.ఆధునిక సమాజంలో కూడా గిరిజనుల అభివృద్ధి మిగతా వర్గాలతో సమానంగా జరగాలని, ఈ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.జిల్లాలోని గిరిజన హాస్టళ్లకు సెంట్రల్ ఫండ్స్, స్టేట్ ఫండ్స్,సిఎస్ఆర్ నిధుల ద్వారా సౌకర్యాల అభివృద్ధి, మరమ్మతులు జరుగుతున్నాయన్నారు.రహదారి నిర్మాణం,భూసేకరణ,హాస్టల్ మరమ్మతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు,పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య,ఆహారం, దుస్తుల వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఏపీ స్టేట్ ట్రైబల్ అడ్వైజరి సభ్యులు సొమ్లా నాయక్,ఏపీ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ డైరెక్టర్ కాలే నాయక్,డీస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ ఎస్. శ్రీనివాసులు నాయక్,డివిజనల్ విజిలెన్స్ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబెర్ దేవరకొండ ఉమా శంకర్,ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబెర్ హరిలాల్ నాయక్ పాల్గొని ప్రసంగించారు.తొలుత మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా చిత్రపటాలకు,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులు చేసిన గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,జిల్లా సంక్షేమ అధికారి మోహన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి శేఖర్,విఆర్ వో అశోక్ తో పాటు ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ప్రకాష్‌లో అంతర్రాష్ట్ర ఖో-ఖో పోటీలు ప్రారంభం

## 180 జట్లతో 2000 మంది విద్యార్థుల పాల్గొనడం 3 రోజుల పాటు మ్యాచ్‌లు

పాయకరావుపేట, (వజ్రభారతి ప్రతినిధి షేక్ సుభాన్) ఆగస్టు 9:శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో క్లస్టర్%-%7 (ఆంధ్రా, తెలంగాణా) ఖో-ఖో పోటీలు అండర్-14, 17, 19 బాలురు, బాలికల విభాగాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 180 జట్లు, 2000 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగనున్నాయని సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.

**మ్యాచ్‌ల ఫలితాలు:** అండర్-17 బాలికలు:సుప్రభాత, నాచారం-శ్రీ సుధా, కర్నూల్ ? సుప్రభాత విజయంశాంతినికేతన్, బొమ్మూర్సిపేట భారతీయ విద్యాభవన్, రాజమండ్రి శాంతినికేతన్ విజయం. స్కాలర్స్ ఇంటర్నేషనల్ భారతీయ విద్యాభవన్, హైదరాబాద్ భారతీయ విద్యాభవన్ విజయం.

**అండర్-19 బాలికలు:** సిస్టర్ నివేదితా, హైదరాబాద్ %-% పేస్, హైదరాబాద్ సిస్టర్ నివేదితా విజయం

- సీఆర్ రెడ్డి, ఏలూరు డా. కె.ఎల్. ప్రసాద్, గుంటూరు సీఆర్ రెడ్డి విజయం
- పల్లవి మోడల్, ఆల్వాల్ వరిటాస్ సైనిక్, తిరుపతి వరిటాస్ సైనిక్ విజయం

**అండర్-19 బాలురు:** ఎకార్డ్, తిరుపతి ఎస్‌వీకేఎం, జడ్చెర్ల ఎకార్డ్ విజయం

**అండర్-17 బాలురు:** శాంతినికేతన్, బొమ్మూర్సిపేట విష్ణు, కొవ్వాడ శాంతినికేతన్ విజయం

- స్కాలర్స్, హైదరాబాద్ సిద్దార్థ, బోడుప్పల్ సిద్దార్థ విజయం

**అండర్-14 బాలురు:** హీల్, నర్సింగపాలెం గీతాశ్రీ, జడ్చెర్ల హీల్ విజయంవెస్ట్ బెర్రీ, తెనాలి శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్, విజయవాడ గురుకుల్ విజయం భారతీయ విద్యాభవన్, రాజమండ్రి - ఫార్చ్యూన్ బటర్ఫ్లై, రంగారెడ్డి ఫార్చ్యూన్ బటర్ఫ్లై విజయం.

# ఆత్మీయత... అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ



ప్రత్తిపాడు,(వజ్రభారతి ప్రతినిధి ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఆగస్టు, 9:- రాఖీ పండగ అంటే సోదరి సోదరుడు మధ్యన ప్రేమానుబంధానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి నాడు రాఖీ పండుగను జరుపుకుంటారు. మండలంలో రాఖీ పండుగను అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్లు కలుసుకొని తమ మధ్యనున్న అనుబంధానికి గుర్తుగా రాఖీని కట్టి జీవితాంతం ఒకరికి ఒకరు తోడుగా ఉందామని స్వీట్లు తినిపించి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ప్రత్తిపాడు నియోజవర్గం రిపోర్టర్ ఎం. రాజశేఖర్ కుమార్తె మేరీ సుజాత తన అన్నయ్యకు రాఖీ కట్టి స్వీటు తినిపించి ఆనందం పంచుకుంది.



# ఐటీడీఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు..



**ఆదివాసి గిరిజనలు సంస్కృతి, సాంప్రదాయలను కాపాడుకోవాలి..**

**గిరిజన చట్టాలను హక్కులను పటిష్టంగా అమలు చేయాలి..**

**ఐటీడీఎస్ సేవా సంస్థ డైరెక్టర్ జి అనిల్ కుమార్...**



**పోలవరం ఆగష్టు 9( వజ్రభారతి):** పోలవరం మండలంలోని కోంద్రు కోట ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఐ టీ డీ ఎస్ స్వచ్ఛంగా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఆదివాసి జండాను ఎగరవేశారు. ఈ సందర్భం గా ఐ టీ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి అనిల్ కుమార్ మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతంలో ఆదివా సి గిరిజనులసంస్కృతి, సాంప్రదాయలను కాపాడాలని 1 బై70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, జీవో నెంబర్ 3 చట్టం చేసి పునరుద్ధరించాలని, పీసా చట్టాన్ని ప్రతి గ్రామములో అమలయ్యాల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఏజెన్సీ ప్రాంతంలో తాగునీరు విద్యా వైద్యం, విద్యుత్ ,రోడ్లు, వంటి మౌనిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు. యువత గిరిజన చట్టాల పైన హక్కుల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గిరిజనుడు తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొనేందుకు కృషి చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు సరియం వెంకటేష్ (డి టీ)గిరిజన జ్యోతి ప్రెసిడెంట్ కూరం సత్యనారాయణ దొర, సర్పంచ్ పైదా నాగరాజు, పీసా కమిటీ సభ్యులు పూనెం బుచ్చిబాబు, కోంద్రు కోట పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, బొత్త ముక్కయ్య, పూనెం సత్యనారాయణ, మొడియం మోడియం సింహాచలం, జారేపల్లి సాగర్, అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# మంచి విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే గ్రంథాలను ప్రజలకు అందించండి

**అప్పన్న గారి వెంగన్న రచించిన కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి**



**కొత్త చెరువు,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగష్టు 09:-**ప్రజలకు ఉపయోగపడే విధంగా మంచి విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే గ్రంథాలను రచించాలని,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రచయితలను కోరారు.కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తచెరువు చెందిన రచయిత, రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు అప్పన్న గారి వెంగన్న రచించిన, కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంధాన్ని,శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,30 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా విద్యారంగానికి అత్యంత కృషి చేసిన,విశ్రాంత ఉపాధ్యాయులు వెంగన్న ఎంతో అనుభవంతో,కొత్తచెరువు సమగ్ర చరిత్ర గ్రంథాన్ని ప్రజలకు ఉపయోగపడేలా రచించారని కొనియాడారు.ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా మంచి విజ్ఞానం, వినోదం కలిగించే మరెన్నో గ్రంథాలను తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,భావితరాలకు ఉపయోగపడే విధంగా కొత్తచెరువు సమగ్ర పరిశోధనాత్మకమైన గ్రంథం అని కొనియాడారు. ఇలాంటి గ్రంథాల వల్ల కొత్తచెరువుకు పూర్వ వైభవం రావాలన్నారు.పుట్టపర్తికి తీసిపోనీ విధంగా కొత్తచెరువు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.కొత్తచెరువు అంటే ప్రతి ఒక్కరికి గుర్తుండాల్సిన అంశం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను పదవీచితుడిని చేసినప్పుడు,మహా ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ప్రారంభమైందని గుర్తు చేశారు.ఈ ఉద్యమ పేరుతో ఇందిరాగాంధీ లాంటి రాజకీయ మేధావులు కూడా ఈ గడ్డ పోరాటానికి తలవంచి,మళ్లీ ఎన్టీ రామారావును ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా,ప్రజలు మద్దతు పలికారని పేర్కొన్నారు.అందుకే కొత్తచెరువు అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని,ఎల్లప్పుడూ ఈ ప్రాంత ప్రజలపై ఎనలేని ప్రేమాభిమానాలు గుర్తుండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ కు ఈ కొత్త చెరువు పై ప్రత్యేక అభిమానం ఉందని గుర్తు చేశారు.గత నెలలో కొత్తచెరువు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా ఈ విషయాన్ని గుర్తు చేశారని పేర్కొన్నారు.కొత్తచెరువు సమగ్ర చరిత్రలో బుక్కపట్నం చెరువు కొత్తచెరువు దేవాలయాలు, మఠాలు,విద్యా వ్యవస్థల వంటి వాటిపై విశ్లేషణాత్మక చరిత్రను అందించిన,అప్పన్న గారి వెంగన్నకు ప్రత్యేక అభినందనలు అలాగే ఈ ప్రభుత్వ విద్యాసంస్థలకు తలదాత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, రామప్ప గారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథాలను మాజీ మంత్రి,ఎమ్మెల్యే పల్లె సింధూర చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రచయిత అప్పన్న గారి వెంగన్న ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రధానోపాధ్యాయులు గోపాల్,ప్రధానోపాధ్యాయులు శివయ్య రామకృష్ణయ్య నాగేంద్రప్రసాద్,బెంగళూరు సుబ్బయ్య పీవీ రాజీవ్,టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాలక్క గారి శ్రీనివాసులు,పట్టణ కన్వీనర్ వల్లెపు శ్రీనివాసులు సూర్యనారాయణ, ప్రకాష్,లక్ష్మీనారాయణ రెడ్డి, భాగ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ

వజ్ర భారతి, హైదరాబాద్ ప్రతినిధి. ఆగస్టు 9: రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం రోజున రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. మంత్రి కొండా సురేఖ తనకు సొంత సోదరి లాగా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు.అన్న చెల్లెళ్ల,అక్క తమ్ముళ్ళ అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 09:-పుట్టపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్నారు.శనివారం బీడుపల్లి వద్ద గల అభయాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో ,శ్రీ సత్యసాయి జిల్లా మాజీ అగ్రిగోల్డ్ చైర్మన్ అవుటాల రమణారెడ్డి కుమారుడు,ఆవుటాల పవన్ కుమార్ రెడ్డి,రెడ్డివారి జ్యోతి వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.శుక్రవారం రాత్రి పులివెందుల ఎస్ సిఎస్ఆర్ కళ్యాణమండపం నందు వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్ తుమ్మలామల ఈశ్వర్ రెడ్డి కుమార్తె హేమ,వెంకట మహేంద్ర కుమార్ రెడ్డిల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యేతో పాటు,స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# సిలిండర్ పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

**ఒక్కో కుటుంబానికి పది లక్షల ఆర్థిక సహాయం**

**మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన హోంమంత్రి అనిత**



విశాఖపట్నం, వజ్రభారతి, ఆగస్టు 09 : నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బుక్కావీధి వద్ద వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం సిలిండర్ పేలుడు జరిగి ముగ్గురు మరణించిన ఘటనలో ఆయా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పది లక్షల సహాయం అందించనున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించగా ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయాన్ని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం అందజేశారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు వెంటనే చేపడతామని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు కఠినతరం చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, మేయర్ పీలా శ్రీనివాస్, కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలికోట శంకర్ ఆధ్వర్యంలో 65వ యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి వజ్రభారతి దినపత్రిక ఆగస్ట్ 09: 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీలో పూల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కలికోట శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక్కలాగా యువజన కాంగ్రెస్ పార్టీ విభాగం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువజన విభాగం ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం కృషి ఎనలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, కూకట్‌పల్లి జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి కుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట

### బి ఆర్ స్ పార్టీ శ్రేణులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలి....

### నాయి కోటి రాజేష్ బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు జిన్నారం

**సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఆగస్టు09 తెలంగాణ రాష్ట బ్యూరో:డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంత్రి కుంట గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట కు పఠాన్ చెరువు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ నాయకులు విచ్చేసి పోచమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభించబడుతుందని, ఈ మహత్ కార్యక్రమానికి జిన్నారం మండలం బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు కుల సంఘాలు యువజన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృప కటక్షాలు పొందాలని నాయకుడి రాజేష్ బి ఆర్ ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్న అన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఘనంగా రాఖీ పండగ వేడుకలు

### అన్నాచెల్లెళ్లు.అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలు మల్లు ప్రసాద్



వజ్రభారతి, ఖమ్మం జిల్లాప్రతినిధి. ఆగస్టు 9: ఖమ్మం జిల్లాలో ఘనంగా రాఖీ పండగ వేడుకలు సోదరుడు సోదరి మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎంతో గౌరవించైనా వచ్చి తన తమ్ముళ్లకు అన్నయ్యలకు మహిళలు మహిళలు ఇంటింటా రాఖీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించి నిదుటన బొట్టు పెట్టి స్వీటు అందించి రాఖీని కట్టడం జరిగింది.సోదరుడు సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని జైశ్రీరామ్ రాష్ట్ర ఐక్యవేదిక చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ అన్నారు. ఈ పండగ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు.ప్రతీ ఇంట్లో అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదరులపై ఉన్న ప్రేమానురాగాలను, ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇండ్లలో పండగ వాతావరణం నెలకుంటుందని మల్లు ప్రసాద్ తెలిపారు.ద్రౌపది – శ్రీకృష్ణుని బంధం ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుందని శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు అని అన్నారు.శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది.అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది అని అన్నారు. .శ్రీ మహావిష్ణువు విజయగాథా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు.తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది ఆమె సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది. ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు.

# దొంగతనాలను అరికట్టే విధంగా రాత్రి వేళల్లో ముమ్మరంగా పోలీసుల గస్తీ

### ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్

**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగష్టు 09:-** రాత్రి వేళల్లో దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా గస్తీలు పెంచడంతో పాటు,వాటిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ,ఈ మధ్య కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంపై,వాటిపై కేసులు నమోదు కావడం జరుగుతుందని , జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు,ఈ విషయంలో పోలీస్ శాఖ పరంగా రాత్రిపూట గస్తీ పెంచడం జరిగిందన్నారు.ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా దొంగతనాల నివారణ కొరకు,తగు జాగ్రత్తలు తీసుకోవలసిన వాటి గురించి పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ వివరించారు.ప్రజలు ప్రతి ఒక్కరూ వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు,నగదు,బంగారు వస్తువులు ఎటువంటి పరిస్థితులలోను,అవసరమైనంత మేరకు మాత్రమే ఇంట్లో పెట్టుకోవాలని,అవసరం లేనివి బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలని సూచించారు.మీ ఇంటి బీరువాకు తాళం వేసిన తర్వాత తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని లాకరుకు సంబంధించిన తాళపు చెవులు, బీరువాలోని బట్టల కింద కానీ లేదా పక్కన గోడకు తగిలించడం కానీ చేయరాదన్నారు.బయటకు వెళ్లేటప్పుడు గానీ లేదా ఇతర ఊర్లకు వెళ్లేటప్పుడు గానీ,ఇంట్లో మరియు బయట లైట్ వేసి ఉంచాలని,ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేయడం ముఖ్యమన్నారు.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడవద్దని,తాళం కనిపించకుండా కర్టన్స్ వేయాలని, మీరు ఏదైనా ఇతర ఊర్లకు వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి,అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లడం వల్ల, పోలీసు వారు రాత్రిపూట బీట్ పోలీస్ లతో ఆ ప్రదేశంలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకుంటారన్నారు.మీరు ఏదైనా ఇతర ఊర్లకు వెళ్ళినట్లయితే,మీ పక్క ఇంటి వాళ్లకు,మీ చుట్టుపక్కల వాళ్లకు,దగ్గరలో ఉండే మీకు ముఖ్యమైన బంధువులకు,అప్పుడప్పుడు ఫోన్ చేసి మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెబుతూ ఉండాలి.స్త్రీలు బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు లేదా ఉదయం సాయంత్రం వాకింగ్ కి వెళ్లేటప్పుడు,మెడలోని బంగారు ఆభరణాలు వేసుకొని వెళ్లకుండా ఉంటే మంచిదని పేర్కొన్నారు.ఒకవేళ అలా వెళ్లే పక్షములో అవి బయటకు కనిపించకుండా,తగు జాగ్రత్తలు తీసుకోవడంవలన చైన్ స్నాచింగ్ నేరములు



జరగకుండా నివారించేందుకు వీలవుతుందన్నారు.బయటకు వెళ్ళేటపుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు,ముగ్గరుగా తోడుగా గుంపుగా వాకింగ్ చేయడం మంచిదని,మీ ఇంటికి నలువైపులా సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని,డీవీరఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని, మొబైల్ యాప్ ద్వారా సీసీ కెమెరా దృశ్యాలు మీరు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందన్నారు.అలాగే రాత్రి పూట సీసీ కెమెరా లలో మనుషులను గుర్తించి, అలారం శబ్దం చేసే సీసీ కెమెరా లను ఉపయోగించడం మంచిదన్నారు.మీ కాలనీ/ గ్రామాలలో కమిటీలుగా ఏర్పడి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే,దొంగలు భయపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాన రహదారులు కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు అమర్చుకుంటే,భద్రత కూడా ఎక్కువగా ఉంటుందని మీ గ్రామంలో అపరిచిత వ్యక్తుల ఎవరైనా సంచరిస్తూ ఉంటే,వెంటనే సమాచారాన్ని సంబంధిత పోలీస్ లకు తెలియజేస్తే,వెంటనే ఇటువంటి వారిపై నిఘా ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు.మీరు బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో, అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు తీసుకోవద్దని, విలువైన వస్తువులు తీసుకువెళ్తుంటే అటువంటి బ్యాగులు మీ దగ్గరే భద్రంగా పెట్టుకోవాలని,మీ పక్కనే కూర్చున్న వారు మిమ్మల్ని నమ్మించి లేదా మాటల్లో పెట్టి, బ్యాగులు కొట్టేసే గ్యాంగులు ఎప్పుడూ మీ చుట్టూ తిరుగుతుంటాయనే విషయం,ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.మీరు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్న జరగాల్సిన నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.రద్దీ ఉన్న ప్రదేశాలలో బస్సులు ఎక్కేటప్పుడు మీ సెల్ ఫోన్లు,పర్స్ ల మీద ఎప్పుడు దృష్టి ఉంచాలని, మిమ్మల్ని ఏమరపాటుకు గురి చేసే వ్యక్తి మీ పక్కన ఉన్న,అపరిచిత వ్యక్తులను ఎప్పుడూ అనుమానాస్పదంగానే చూడాలని, గతంలో ఎప్పుడూ కూడా మా ఇంటిలో దొంగతనం జరగలేదని, మా గ్రామ లేదా కాలనీలో అటువంటివి జరగలేదు కాబట్టి, ఇప్పుడు ఎప్పుడూ దొంగతనాలు జరగవు అనే భావన ఎప్పుడూ వద్దని,అటువంటి చోటే దొంగతనం జరిగేందుకు అవకాశం ఎక్కువగా ఉందన్నారు.మీరు బయటకు వెళ్లే విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయకండని,అలా షేర్ చేసినట్లయితే వారిని మీ ఇంటికి వచ్చి దోచుకుని వెళ్ళమని ఆహ్వానించినట్లేనన్నారు.దయచేసి ఎట్టి పరిస్థితుల్లో మీరు మీ ప్రయాణ విషయాన్ని,సోషల్ మీడియాలో షేర్ చేయకుండా గోప్యముగా ఉంచే ప్రయత్నం చేయాలన్నారు.సైబర్ నేరాలకు గురైతే 1903 డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని,అలాంటి లోన్స్ పొంది మీ వ్యక్తిగత సమాచారం షేర్ చేసి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దన్నారు.అపార్ట్మెంట్ కాంప్లెక్స్ వారు మార్కెట్,ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోనూ మరియు అన్ని వ్యాపార సముదాయాలలోనూ, 24/7 సెక్యూరిటీ గార్డ్,అలాగే వాచ్ మెన్ లను విధిగా నియమించుకోవాలని తప్పనిసరిగా,సీసీ కెమెరాలను అమర్చుకోవలన్నారు.బిక్షాటన కొరకు వచ్చే వాళ్ళు అలాగే ఇంటింటికి తిరిగి వస్తువులు అమ్మేవాళ్ళ పై నిఘా ఉంచాలని, మారువేశాలలో తిరిగే వ్యక్తులను గుర్తించే విదంగా మనుషుల యొక్క ముఖభావాలను గుర్తించలన్నారు. మీ గ్రామాలలో కాలనీలలో అనుమానాస్పదంగా తిరిగే వారిని ప్రశ్నించి,ధైర్యంగా వారి వివరాలు అడగాలని,వారు స్పందించినట్లయితే వెంటనే సమాచారాన్ని,గ్రామము లేదా వార్డు మహిళా పోలీసులకు గాని లేదా మీకు తెలిసిన పోలీసులకు, లేదా డయల్ 100 లేదా 112 నెంబర్ గాని,లేదా స్థానిక సీఐ /ఎస్ఐ సెల్ నంబర్స్ కు తెలియచేయాలని డీఎస్పీ విజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

వజ్రభారతి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. ఆగస్టు 9: ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తాడిబోయిన రామస్వామి. యాదవ్. ఆధ్వర్యంలో శనివారం రోజున మియాపూర్ డివిజన్ పరిధిలో గల వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ. మరియు ప్యాప్సిమియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ అబ్రహం లింకన్ (అంకాలజిస్టు), డాక్టర్ షమీర్(కౌ డెంటల్) తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ లిమారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు.అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని



తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్ మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు మరియు పిల్లలకు 90 మందికి వైద్యసేవఅందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## పంచామృత అభిషేకం, దుర్గా హెూమం నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఆగష్టు, 9:-కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట హై స్కూల్ వద్ద గల సోమలమ్మ తల్లి అమ్మవారి ఆలయం లో శ్రావణ మాసం పౌర్ణమి సమయంలో అమ్మవారికి కుంకుమ పూజ పంచామృత అభిషేకం మండపరాధన, దుర్గా హెూమం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు, ఈ కార్యక్రమానికి, భారతీయ ధర్మ పరిషత్ కార్యవర్గం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కరుణ కటాక్షాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ, శ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం జగ్గంపేట పై భాగంలో ఉంటూ జగ్గంపేట గ్రామదేవతల్లో పెద్ద అమ్మ గా ప్రజలను రక్షిస్తూ నారని, చాలా మహిమగల అమ్మవారిని కోరిన కోరికలు చిద్దించే కల్పవల్లి సోమలమ్మ అమ్మవారు అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఆలయ నిర్మాణం చేసుకుని ,వారి సలహాలు సూచనలు మేరకు గత ఎనిమిది సంవత్సరాలుగా, అమ్మవారికి సేవ చేసుకుంటూ ఈ ఆలయానికి ధర్మకర్తగా నేను లలిత బాబు వ్యవహరిస్తూ అమ్మవారి సేవ చేసుకుంటున్నామని తెలియజేశారు.





# జపాయకరావుపేటలో మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**అభిమానుల సందడి - కేక్ కట్ - భాణా కాల్చి హర్షం**

పాయకరావుపేట, ఆగస్టు 9 (వజ్రభారతి ప్రతినిధి షేక్ సుభాన్): సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ పుట్టినరోజు సందర్భంగా, శనివారం రీరిలీజ్ అయిన అతడు సినిమాను పురస్కరించుకుని పాయకరావుపేట ప్రిన్స్ మహేష్ బాబు అభిమానులు లక్ష్మీ థియేటర్ వద్ద భారీ ఉత్సాహంతో వేడుకలు నిర్వహించారు. దగ్గుపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో అభిమానులు "బాబులకే బాబు మహేష్ బాబు" అంటూ నినాదాలు చేస్తూ థియేటర్ పరిసరాలు సందడిగా మారాయి. తరువాత కేక్ కట్ చేసి, భాణా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. మహేష్ బాబు తొలి సినిమా రాజకుమారుడుకి కేవలం రూ.1 కోటి పారితోషికం తీసుకోగా, ఇప్పుడు రూ.100 కోట్లు అందుకునే స్థాయికి ఎదిగారని అభిమానులు గర్వంగా చెప్పారు. క్లాస్, మాస్ ఏ తరహా ప్రేక్షకులకైనా మహేష్ సినిమాలు బాక్సాఫీస్‌ను కదిలిస్తాయని వారు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒక్క రీమేక్‌లోనూ నటించకపోవడం విశేషమని అన్నారు. సామాజిక సేవలోనూ ముందుండే మహేష్ బాబు, సుమారు 3,000 పైగా చిన్న పిల్లలకు గుండె శస్త్రచికిత్సలు చేయించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో కోటికిపైగా ఫాలోవర్లు కలిగిన ఏకైక సౌత్ హీరో మహేష్ బాబు అని అభిమానులు తెలిపారు. ఈ వేడుకలో లంకా సత్తిబాబు, గెథాడ శ్రీను, చందు, పండు, అజయ్, హర్ష, రాజా, శివతో పాటు వందలాది మంది అభిమానులు పాల్గొన్నారు.

# సోదరునికి రాఖీ కట్టేందుకు వచ్చి.. రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

## తల్లి, మేనమామకు గాయాలు



సిద్దిపేట కమాన్: సోదరుడికి రాఖీ కట్టేందుకు హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్న యువతికి అదే చివరి రోజు అయ్యింది. రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందగా.. తల్లి, మేనమామకు గాయాలయ్యాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శివారులో శనివారం జరిగిన ఈ సంఘటనపై సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాలివి. చిన్నకోడూరు మండలం గోనెపల్లికి చెందిన తాళ్లపల్లి పర్శరాములు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో భార్య పల్లవి, కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. వీరి కూతురు తాళ్లపల్లి శృతి (24) ఎం ఫార్మసీ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. పర్శరాములు భార్య పల్లవి సిద్దిపేటలోని తమ్ముడు నాగిళ్ల శ్రీనివాస్‌కు రాఖీ కట్టేందుకు.. కూతురు శృతితో కలిసి గజ్వేల్ నుంచి సిద్దిపేటకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన భార్య, అక్క పల్లవి, మేనకోడలు శృతితో కారులో అల్లీపూర్ గ్రామానికి వెళ్లి భార్యను అక్కడ దింపేశాడు. అనంతరం మహారాష్ట్ర నుంచి వచ్చిన సోద రుడు లింగంకు రాఖీ కట్టేందుకు శృతి.. తన తల్లి పల్లవి, మేనమామ శ్రీనివాస్‌తో కలిసి నంగునూర్ మండలం నర్మెటకు బయలుదేరింది. ఈ క్రమంలో పట్టణ శివారు రాజీవ్ రహదారిపై శ్రీనివాస్ నడుపుతున్న కారు టైరు పంక్చర్ కావడంతో.. నెమ్మది గా రోడ్డు పక్కకు తీసేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో కరీంనగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న ఆర్టీసీ రాజధాని బస్సు.. వెనుకనుంచి వేగంగా వచ్చి కారును ఢీకొట్టింది.

# కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆళ్ల శ్రీమన్నారాయణ



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఆగష్టు, 9:** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా జగపతినగరం గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీమన్నారాయణ ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. పలువురు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కిర్లంపూడి మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు వారి హృదయపూర్వకకృతజ్ఞతలు తెలియజేయడానికి విచ్చేసానని వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ మండల అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, కాళ్ల వెంకటేష్, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, జగపతినగరం ఎంపీటీసీ సభ్యులుఆళ్ల వెంకటరమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**ఐదుగురు నిందితులను ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచిన ఎస్ ఐ నరేంద్ర**



లేపాక్షి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 09:-తమ అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని, ప్రియుడు మరియు అతని స్నేహితులతో కలిసి భర్తను హత్య చేసిన కేసులో,ఐదుగురు నిందితులను లేపాక్షి పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు వివరాలను హిందూపురం రూరల్ సీఐ జనార్దన్,మరియు లేపాక్షి ఎస్ఐ నరేంద్ర విలేకరుల సమావేశంలో తెలియజేశారు.హత్యకు కారణంహిందూ పురంకు చెందిన షేక్ దాదాపీర్,దిల్షాద్‌ను పెళ్లి చేసుకుని త్యాగ రాజ్ నగర్ లో నివాసం ఉంటున్నాడు.దాదాపీర్ దొంగతనాలు చేసి వచ్చిన డబ్బుతో తన స్నేహితులైన పవన్, నరసింహ,ఇనాయతుల్లా, అఫ్రిదిలతో కలిసి పార్టీలు చేసుకుంటూ ఉండేవాడు.ఈ క్రమంలోనే పవన్ కుమార్‌తో దిల్షాద్‌కు అక్రమ సంబంధం ఏర్పడింది.ఈ విషయం దాదాపీర్‌కు తెలిసి వారిద్దరినీ హెచ్చరించాడు. దీంతో దిల్షాద్,పవన్ కుమార్‌లు దాదాపీర్‌ను అడ్డు తొలగించుకో వాలని నిర్ణయించుకున్నారు.దిల్షాద్‌తో కలిసి పవన్ కుమార్ తన స్నేహితులైన నరసింహ, ఇనాయతుల్లా,అఫ్రిదిలతో కుట్ర పన్నాడు.ఆగస్టు 2-2025 వ తేదిన మధ్యాహ్నం 2 గంటల సమయంలో,దాదాపీర్‌ను పార్టీ చేసుకుందామని పిలిచి,లేపాక్షి మండలం తిలక్‌నగర్ కాలనీ సమీపంలోని ఓ పాడుబడిన ఇంట్లోకి తీసుకువెళ్లి హత్య చేశారు.

**నిందితుల వివరాలు :**

1. కె.పవన్ కుమార్ వయస్సు .19 సం.లు ఎస్/ఓ కె .దుర్గాప్రసాద్, త్యాగరాజు నగర్,సెకండ్ క్రాస్ శివాలయం వీధి,గుడ్డం ఏరియా, హిందూపురం,2. బుడెన్ సాబ్ ఇనాయతుల్లా, వయస్సు 20 సం,, లు ఎస్/ఓ ఎం.రజాక్, అబాద్ పేట, హిందూపురం ,3.బి . నరసింహులు, వయస్సు 19 సం.లు ఎస్ /ఓ లేట్ ఎన్ . ఆదినారాయణప్ప,త్యాగరాజు నగర్,హిందూపురం టౌన్,

4.బాబా అఫ్రిది,వయస్సు 19 సం.లు ఎస్ /ఓ కలిముల్లా, అబద్ పెట్ హిందూపురం,5. దిల్షాద్, వయస్సు 31 సం.లు డబ్ల్యూ /ఓ దాదా పీర్, త్యాగరాజు నగర్, హిందూపురం ఈ హత్య కేసుపై విచారణ చేపట్టిన పోలీసులు, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు,హిందూపురం డీఎస్పీ ఆధ్వర్యంలో రూరల్ సీఐ జనార్దన్,లేపాక్షి ఎస్ఐ నరేంద్ర మరియు సిబ్బంది నిందితులను అరెస్టు చేశారు.మల్లిరెడ్డిపల్లి గ్రామం సమీపంలోని దర్గా వద్ద నిందితులు ఉన్నారని సమాచారం అందుకుని, ఆగస్టు 8,2025 న ఉదయం 11:30 గంటలకు,ఇద్దరు వీఆర్ఓల సమక్షంలో వారిని అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు,కత్తి,రాయిని స్వాధీనం చేసుకుని,నిందితులను రిమాండ్‌కు పంపారు.



# పాదయాత్ర నాదే... మీనాక్షిది కాదు

## విడతల వారీ పాదయాత్రలో సీఎం, డిప్యూటీ సీఎం సైతం పాల్గొంటారు

## కేడర్‌లో ఆత్మవిశ్వాసం కోసమే రేవంత్ 'పదేళ్లపాటు సీఎం' వ్యాఖ్యలు

## తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతారు.. అదీ కాంగ్రెస్ పార్టీలోనే

మీడియాతో ఇష్టాగోష్టిలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్: జనహిత పాదయాత్ర నిర్వహించాలనుకున్నది తానేనని.. తమ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కాదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కొందరు కావాలనే దాన్ని మీనాక్షి పాదయాత్రగా ప్రచారం చేశారన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ నెల 23 తర్వాత జనహిత పాదయాత్ర మళ్లీ మొదలు పెడతామన్నారు. విడతలవారీగా జరిగే ఈ పాదయాత్రలో వీలు, సమయాన్ని బట్టి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు కూడా పాల్గొంటారని తెలిపారు. తొలివిడత పాదయాత్రలో ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతృప్తిగా కనిపించారన్నారు. 4%-%5 రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై తదుపరి కార్యాచరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించనక్కర్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కేబినెట్ తీర్మానాలు, అసెంబ్లీలో బిల్లులు, కులగణన లాంటి వ్యవహారాలు ఆషామాషీగా జరగవని.. ప్రజలన్నీ అర్థం చేసుకుంటారన్నారు. ఢిల్లీలో తాము నిర్వహించిన ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడానికి షెడ్యూల్ కుదరకపోవడమే కారణమన్నారు. నాలుగైదు రోజుల్లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై బీసీ రిజర్వేషన్లపై తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుందని చెప్పారు. తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతారని.. అది కూడా తమ పార్టీలోనే కచ్చితంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

మా మధ్య విభేదాల్లేవు

సీఎం రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య విభేదాలున్నట్లు కొందరు విషప్రచారం చేస్తున్నారని.. అందులో నిజం లేదని మహేశ్‌గౌడ్ వివరించారు. సీఎంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, అలా ఉండబట్టే బీసీ రిజర్వేషన్లపై ఇంతవరకు పోరాడగలిగామని చెప్పారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి చెప్పడంలో తప్పేమీ లేదన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ యంత్రాంగంలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసమే ఆయన ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారన్నారు. గతంలో పీసీసీ చీఫ్‌గా పనిచేసినప్పుడు.. ప్రస్తుతం సీఎంగా పనిచేస్తున్నప్పుడు రేవంత్‌రెడ్డిలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు పూర్తయిందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిర్యుద్‌రెడ్డిల అంశాన్ని క్రమశిక్షణా కమిటీ పరిశీలిస్తుందన్నారు.

**జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తమ విజయం నల్లేరుపై నడకేనని మహేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అవకా శం ఇచ్చే సంప్రదాయానికి తిలోదకాలిచ్చింది కేసీఆరేనని.. తాము జూబ్లీహిల్స్‌లో తప్పక పోటీ చేస్తా మ ని చెప్పారు. ఉపఎన్నిక నోటిఫికేషన్ రాగానే అభ్యర్థి ని ప్రకటిస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్‌చెప్పారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా కుంకుమ తిలకం దిద్దిన అక్క చెల్లెల్లు

**రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్**

సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఆగస్టు 09 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: (డా.ఏర్పుల శ్రీనివాస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు సోదరీమణులు, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ కిఆయన కార్యాలయంలో భారత సంప్రదాయ ప్రకారం సోదరుడు పృథ్వీరాజ్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలకు, ఆడబిడ్డలకు ఎల్లప్పుడూ అండదండలు ఉండాలని రక్షాబంధన్ సందర్భంగా సోదరీమణులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది,ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ కులమతాలకు అతీతంగా సోదర%-%సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగని ఈ పండుగ మనసుల్లో ప్రేమ, విశ్వాసం, ఐక్యతను పెంపొందిస్తుంది అన్నారు. ప్రతి సోదరుడు సోదరీమణుల రక్షణ బాధ్యతను హృదయపూర్వకంగా స్వీకరించి, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.









# గిరిజనులకు ఉన్నత విద్యతోనే అభివృద్ధి





## ఎన్డిఏ ప్రభుత్వంలో గిరిజనులకు స్వర్ణయుగం

## ఎన్డీఏలో తొలి ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి (వజ్రభారతి) ఆగస్టు 09: ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఐటిడిఎ లోఎన్డీఏ ప్రభుత్వంలో గిరిజనులకు స్వర్ణయుగం ప్రారంభమైందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. గిరిజన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవిత ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కోట రామచంద్రపురంలోని ఐటిడిఏ పెరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. గిరిజన ప్రాంతాల నుంచి మహిళలు, యువకులు, పిల్లలు సాంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సాంప్రదాయ భూదేవి పూజలతో ప్రారంభమైన ఈ వేడుకల్లో గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలు, గీతాలు ప్రదర్శించారు. గిరిజన ఉత్పత్తులు, హస్తకళలు, ఔషధ మూలికల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఐటిడిఏ పీవో కె. రాములు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహనీయులైన డా. బి.ఆర్. అంబేద్కర్, కుమరం భీమ్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వంలో తొలి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించడం గిరిజన సమాజానికి గర్వకారణమని చెప్పారు. గిరిజన కుటుంబంలో పుట్టి, పెరిగి, శాసనసభ్యుడిగా సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. విద్యతోనే ఆర్థికాభివృద్ధి గిరిజన కుటుంబాలు తమ పిల్లలను తప్పనిసరిగా ఉన్నత చదువులు చదివించాలని ఆయన సూచించారు. విద్య ద్వారానే ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, వెనుకబాటుతనం తొలగి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని నొక్కి చెప్పారు. విద్య అభివృద్ధి చెందితే జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు పూర్వ వైభవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రానున్న నాలుగేళ్లలో ఏజెన్సీ ప్రాంతాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని బాలరాజు హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, గృహాలు, ఆరోగ్య సదుపాయాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి అంశాలపై ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేక పర్యవేక్షణలో పనులను వేగవంతం చేస్తున్నారని వివరించారు. జీవో నంబర్ 3 కోసం కృషి జీవో నంబర్ 3 పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో తాను కృషి చేస్తున్నానని బాలరాజు తెలిపారు. అలాగే ఆర్ %ఁ% ఆర్ నిర్వాసితులకు రూ. 1,000 కోట్ల రూపాయలు ప్యాకేజీ వచ్చేలా కృషి చేశానని వెల్లడించారు. గిరిజన అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU